మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD

తెలుగు దిన పత్రిక

RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | గురువారం | 24-07-2025 | సంపుటి : 14 | సంచిక :48 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Thursday | 24-07-2025 | Volume :14 | Issue:48 | Pages:8 | Cost : 3 |


విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న

నమస్తే హైదరాబాద్

తెలుగు దిన పత్రికకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలుకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం

కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

# మళ్ళీ వచ్చాక..

## ప్రభుత్వానికి పార్టీకి సమ న్యాయం: కేటీఆర్



హైదరాబాద్, జులై 23: స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు బీఆర్ఎస్ పార్టీకి మలుపు అన్నారు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. స్థానిక సంస్థల ఎన్నికలకు తమ పార్టీ సిద్ధమని కేటీఆర్ చెప్పారు. లోకల్ బాడీ ఎన్నికలు బీఆర్ఎస్ పార్టీకి ప్రీ ఫైనల్స్ లాంటివన్నారు. ఎన్నికలకు బీఆర్ఎస్ కార్యకర్తలు సన్నద్ధం కావాలని కూడా ఈ సందర్భంగా కేటీఆర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మళ్ళీ కేసీఆర్ కీలకం కావాలంటే.. స్థానిక సంస్థల ఎన్నికలు ముఖ్యమని కేటీఆర్ చెప్పారు. ఇవాళ తెలంగాణ భవన్లో కేటీఆర్ పార్టీ శ్రేణులతో భేటీ అయిన సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేశారు.లోకల్ బాడీ ఎన్నికలను ఆషామాషీగా తీసుకోవద్దన్న కేటీఆర్.. పోటీచేసే అభ్యర్థులపై స్థానిక బీఆర్ఎస్ నేతలు ఏకాభిప్రాయానికి రావాలన్నారు.

'పార్టీ పరంగా ఎన్నికల్లో ప్రతిష్ఠాత్మకంగా కొట్లాడుతాం. అభ్యర్థులకు అండగా ఉంటాం. ఇంటింటికి తిరిగి బీఆర్ఎస్ క్యాడర్.. కాంగ్రెస్ హామీలు, మోసాలు చెప్పాలి. కాంగ్రెస్‌కు కర్రు కాల్చి వాత పెట్టకుంటే భవిష్యత్తులో మళ్ళీ నష్టపోతాం. బాల్కొండ పోలీస్ స్టేషన్‌లో కాంగ్రెస్ నేతలు ప్రెస్ మీట్ పెట్టడం దారుణం. రేషన్ కార్డులు ఇవ్వటం గొప్ప పని కాదు.. అది ప్రభుత్వం బాధ్యత. బీఆర్ఎస్ హయాంలో ఆరున్నర లక్షల రేషన్ కార్డులు ఇచ్చాం. మల్కాజిగిరిలో ఇద్దరు కాంగ్రెస్ గుండాల ప్రవర్తనకు బుద్ధి చెప్తాం. లోకల్ బాడీ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేస్తే.. కాంగ్రెస్ గూండాలు లైన్ లోకి వస్తారు. ఆరిపోయే దీపానికి వెలుగు ఎక్కువ అన్నట్లు.. రేవంత్ రెడ్డికి లొల్లి ఎక్కువ. ఆరు గ్యారంటీల్లో.. మూడు మోసాలను ప్రజలకు వివరించాలి. ఒక్కో ముసలమ్మకు రేవంత్ ప్రభుత్వం 40వేల బాకీ ఉంది. పాలిచ్చే బర్రెను కాదని.. ఎగిరి తన్నే దున్నపోతును తెచ్చుకున్నామని ప్రజలు భావిస్తున్నారు. నాట్లు అప్పుడు కాకుండా.. ఓట్లు అప్పుడు రైతుబంధు వేసి సంబురాలు చేసుకోమంటున్నాడు. ప్రభుత్వాన్ని నడిపే సమర్థత లేక.. రేవంత్ రెడ్డి కేసీఆర్ పై పడి ఏడుస్తున్నాడు. వచ్చే ఎన్నికల్లో వికారాబాద్ జిల్లాలో కాంగ్రెస్ ఒక్క సీటును కూడా గెలవనీయం. ఎవరు గాడిదో.. ఎవరు గుర్రమో ప్రజలకు అర్థమైంది. కేసీఆర్‌కు నిజమైన తమ్ముడిగా జగదీష్

2 లో

# బీసీ రిజర్వేషన్ ఆమోదించకుండా

# అడ్డుకుంటున్న కేంద్రం



న్యూఢిల్లీ, జులై 23: రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు సెప్టెంబర్ 30లోగా నిర్వహించాలని నిర్ణయించామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్లను కేంద్రం ఆమోదిస్తేనే.. స్థానిక సంస్థల ఎన్నికల్లో బలహీన వర్గాలకు న్యాయం జరుగుతోందని ఆయన పేర్కొన్నారు. దేశ రాజధాని న్యూఢిల్లీ పర్యటనలో భాగంగా బుధవారం సీఎం రేవంత్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. బీసీ కుల గణన విజయవంతంగా నిర్వహించామన్నారు. బీసీ కుల గణనతో దేశానికే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందని చెప్పారు. ఈ సర్వే ద్వారా 3.55 కోట్ల మంది వివరాలు సేకరించామని తెలిపారు.గత వందేళ్లుగా వాయిదా పడిన కుల గణనను నెల రోజుల్లోనే పూర్తి చేశామని వివరించారు. తెలంగాణ అసెంబ్లీలో రెండు తీర్మానాలు చేసి పార్లమెంట్‌కు సైతం పంపామని ఆయన గుర్తు చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లు రూపొందించామన్నారు. స్థానిక సంస్థల్లో రాజకీయ రిజర్వేషన్ల కోసం తీర్మానం చేసి పంపామని తెలిపారు. కానీ ఈ బిల్లులను ఆమోదించకుండా జాప్యం చేస్తోందంటూ కేంద్రంపై సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా నిప్పులు చెరిగారు.ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేతోపాటు పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీతో సమావేశమై.. కుల గణన, రిజర్వేషన్లపై చర్చిస్తామని స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదం కోసం రాహుల్ గాంధీ ద్వారా కేంద్రంపై ఒత్తిడి తీసుకొస్తామన్నారు. అలాగే మిగతా పక్షాలను కలుపుకొని కేంద్రంపై ఒత్తిడి తీసుకొస్తామని చెప్పారు. కేంద్రం మెడలు వంచి అయినా సరే బీసీ రిజర్వేషన్లు సాధిస్తామని ప్రకటించారు. అలాగే పార్లమెంట్ ఉభయ సభల్లోని కాంగ్రెస్ ఎంపీలను కలిసి.. వారికి సైతం ఈ రిజర్వేషన్లపై వివరిస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

అయితే బీసీ రిజర్వేషన్లపై తెలంగాణలోని బీజేపీ నేతలు వితండవాదం చేస్తున్నారని మండిపడ్డారు. బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు వాదన వింతగా ఉందన్నారు. మీరు ఇచ్చిన హామీలను మీరే అమలు చేసుకోవాలంటున్నారని.. అంటే కాంగ్రెస్, బీజేపీకి వేర్వేరు రాజ్యాంగాలు ఉంటాయా? అంటూ సందేహం వ్యక్తం చేశారు. కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారంటూ బీజేపీ నేతలపై సీఎం రేవంత్ రెడ్డి నిప్పులు చెరిగారు. గుజరాత్, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్రలో ముస్లిం రిజర్వేషన్లు కొనసాగుతున్నాయని గుర్తు చేశారు. బీసీ రిజర్వేషన్లను అడ్డుకునేందుకు సాకులు వెతుకుతున్నారంటూ ఆ పార్టీ నేతల తీరును ఎండగట్టారు.

ముస్లిం రిజర్వేషన్లు తొలగించాక తెలంగాణ గురించి మాట్లాడాలంటూ బీజేపీ నేతలకు సూచించారు. ఇలాగే మాట్లాడితే తెలంగాణలో బీజేపీని ప్రజలు తుడిచి పెట్టేస్తారని జోస్యం చెప్పారు. బీసీ రిజర్వేషన్లపై అసెంబ్లీలో చర్చ జరిగినప్పుడు.. బీజేపీ సహా అన్ని పార్టీలు ఏకగ్రీవ తీర్మానానికి మద్దతు ఇచ్చాయని గుర్తు చేశారు. రాజ్యాంగానికి లోబడే రిజర్వేషన్లు పెంచాలంటున్నామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

ఉప రాష్ట్రపతి పదవి తెలంగాణ వ్యక్తికి ఇవ్వాలని కేంద్రాన్ని సీఎం రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. బండారు దత్తాత్రేయకు ఆ పదవి కేటాయించాలని కేంద్రానికి ఆయన సూచించారు. దత్తాత్రేయకు ఉపరాష్ట్రపతి పదవి ఇస్తేనే బీసీలకు న్యాయం జరిగినట్లు అవుతుందన్నారు.

తెలుగు రాష్ట్రాలకు సరైన గౌరవం దక్కుతుందని అభిప్రాయపడ్డారు. దత్తాత్రేయను ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటిస్తే.. తాను ఇండియా కూటమితో మాట్లాడతానని స్పష్టం చేశారు. ప్రధాని మోదీ అపాయింట్‌మెంట్ ఇస్తే.. దత్తాత్రేయను ఉపరాష్ట్రపతి చేయాలని కోరతానని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# తెలంగాణ సర్కార్ గుడ్‌న్యూస్..

# మహిళల ఖాతాల్లో నెలకు రూ.2,500?

తెలంగాణ ప్రభుత్వం మహిళల కోసం ఉచిత బస్సు సదుపాయాన్ని కల్పిస్తున్న విషయం తెలిసిందే. మహాలక్ష్మీ పథకంలో భాగంగా 18 సంవత్సరాలు దాటిన యువతులు, మహిళలకు నెలకు రూ.2500 అందించేందుకు సర్కార్ సిద్ధమవుతోంది. ఈనెల 25వ తేదీన జరిగే కేబినెట్ సమావేశంలో దీనిపై చర్చించనున్నట్లు తెలుస్తోంది. అన్ని విభాగాల నుంచి కేబినెట్ సమావేశంలో నివేదికలు పంపించాలని సీఎస్ రామకృష్ణారావు అధికారులకు సూచించారు. అలాగే బీసీ రిజర్వేషన్ ఆర్డినెన్స్ ముసాయిదా గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉండటంతో దానిపై కూడా ఈ కేబినెట్ భేటీలో చర్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.



కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో మహాలక్ష్మి పథకం అమలుకు హామీ ఇచ్చింది. ఇందులో భాగంగా అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను నెరవేరుస్తోంది. ఈ స్కీమ్ ద్వారా ఆర్థికంగా వెనుకబడిన మహిళలకు నేరుగా నగదు బదిలీ చేయడం ద్వారా వారి జీవితాల్లో గణనీయమైన మార్పు తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది. నెలకు రూ.2,500 ఆర్థిక సహాయం మహిళలకు అందించాలని భావిస్తోంది.

## బండి సంజయ్, ఈటల వివాదంపై

# ఎంపీ అరవింద్ షాకింగ్ రియాక్షన్

ఢిల్లీ: కేంద్రమంత్రి బండి సంజయ్ మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ వివాదంపై కీలక వ్యాఖ్యలు చేశారు బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ బీఆర్ఎస్ , కాంగ్రెస్ పార్టీల్లో నేతల మధ్య ఉన్న వైరంపై కూడా ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. ఇవాళ(బుధవారం) ఎంపీ అరవింద్ ఢిల్లీ వేదికగా మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్‌లో రాజగోపాల్ రెడ్డి ఏం చేస్తున్నాడు.. ఆ పార్టీ హై కమాండ్ ఏం చేస్తోంది. అలాగే కొండా మురళి, కొండా సురేఖలు ఏం చేస్తున్నారు. బీఆర్ఎస్‌లో కవిత, కేటీఆర్ ఏం చేస్తున్నారు. పార్టీ అన్నాక కొన్ని వివాదాలు నడుస్తూ ఉంటాయి. బీజేపీ పాత అధ్యక్షుడు, కొత్త అధ్యక్షుడు కలిసి ఈటల రాజేందర్, బండి సంజయ్‌ల విషయంలో కూర్చోని మాట్లాడాలని సూచించారు ఎంపీ అరవింద్. అవసరమైతే బీజేపీ అధిష్టానం పెద్దలు మాట్లాడాలని చెప్పుకొచ్చారు. ఈటల, బండి సంజయ్‌ల విషయంలో బీజేపీ కేంద్ర హై కమాండ్ నోడల్ ఎంక్వైరీ కమిషన్ వేసుకోవాలని సూచించారు. రాజాసింగ్ ఎక్కడున్నా తాము గౌరవిస్తామని.. ఆయన ఐడియాలాజికల్ వ్యావ్ అని అభివర్ణించారు. ఆయన సస్పెండ్ కాలేదని.. రిజైన్ చేశారని గుర్తుచేశారు. రాజాసింగ్ రేపు పార్టీ సభ్యత్వం కోసం మిస్డ్ కాల్ ఇస్తే మెంబర్‌షిప్ తీసుకోవచ్చని సూచించారు. కొన్ని విషయాల్లో మనస్థాపం చెంది రాజాసింగ్ రాజీనామా చేశారని చెప్పుకొచ్చారు. తెలంగాణ బీజేపీ ఎంపీలకు ఒక్కొక్కరికి రెండు నియోజకవర్గాల బాధ్యతలు ఇవ్వాలని కోరారు ఎంపీ అరవింద్. ఎంపీలు



పనిచేసేందుకు అవకాశం ఇవ్వాలని.. ఫలితం చూపించకపోతే పక్కకు పెట్టాలని అన్నారు. ఏ పార్టీకైనా కార్యకర్తలు కీలకమని తెలిపారు. కార్యకర్తలు, నాయకులు అయ్యే సమయం ఇదని ఉ

2 లో

# అల్‌ఖైదా కుట్ర భగ్నం..

# నలుగురు ఉగ్రవాదుల అరెస్టు



అహ్మదాబాద్: భారత్‌లో భారీ ఉగ్రకుట్రను గుజరాత్ యాంటీ-టెర్రర్ స్క్వాడ్ బుధవారం నాడు భగ్నం చేసింది. అల్‌ఖైదా ఉగ్రవాద సంస్థకు చెందిన నలుగురు టెర్రరిస్టులను అరెస్టు చేసింది. వీరిలో ఒకరిని ఢిల్లీలో, మరొకరిని నొయిడాలో, మరో ఇద్దరిని గుజరాత్‌లోని అహ్మదాబాద్, మోడాసాలో అరెస్టు చేసింది. అరెస్టు చేసిన ఉగ్రవాదులను మహమ్మద్ ఫైక్, మహమ్మద్ ఫర్దీన్, సైఫుల్

2 లో

## భారత్‌తో పెట్టుకుంటే

# ఇంతే మరి..!

ఒకప్పుడు అధికారంలోకి రావడానికి ఆ దేశ అధ్యక్షుడు నోటికి పని చెప్పారు.. ఇండియా అవుట్ అంటూ.. అ ఎ ా ం కా ం ం తో చెలరేగిపోయాడు.. దీంతో వాణిజ్యం దెబ్బతింది..

2 లో



# భారీ వర్షాలతో తెలంగాణ

# ప్రభుత్వం అప్రమత్తం



హైదరాబాద్: రాష్ట్రంలో ముఖ్యంగా హైదరాబాద్‌లో భారీ వర్షాలు కురుస్తోండటంతో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ సందర్భంగా అధికారులతో హైదరాబాద్ ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. ఈ క్రమంలో అధికారులకి కీలక ఆదేశాలు జారీ చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు మంత్రి పొన్నం ప్రభాకర్. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మూడు రోజుల

2 లో

# మళ్ళీ వచ్చాక.. ప్రభుత్వానికి పార్టీకి సమ న్యాయం: కేటీఆర్

రెడ్డి విరోచిత పోరాటం చేస్తున్నారు. మళ్ళీ అధికారంలోకి వచ్చాక.. ప్రభుత్వానికి, పార్టీకి సమ న్యాయం చేస్తాం.' అని కేటీఆర్ చెప్పుకొచ్చారు.

# బండి సంజయ్, ఈటల వివాదంపై ఎంపీ అరవింద్ షాకింగ్ రియాక్షన్

ద్ఘాటించారు. ఇందూరు జిల్లాలో జిల్లా పరిషత్ చైర్మన్ పదవిని తాము గెలుస్తున్నామని జోస్యం చెప్పారు. తెలంగాణలో వచ్చేవి కార్యకర్తల కోసం జరిగే ఎన్నికలని.. బీజేపీ శ్రేణులు ఈ విషయాన్ని ప్రాధాన్యతగా తీసుకోవాలని సూచించారు. తమ కార్యకర్తలను నాయకులుగా చేయాలని కోరారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని ఎంపీ ధర్మపురి అరవింద్ పిలుపునిచ్చారు.

# భారీ వర్షాలతో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తం

పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేయడంతో సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో మంత్రి పొన్నం ప్రభాకర్ హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్, కలెక్టర్ దాసరి హరిచందన, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్, హైడ్రా కమిషనర్ రంగనాథ్, మెట్రో వాటర్ వర్క్స్, ట్రాఫిక్ తదితర అధికారులకి కీలక సూచనలు చేశారు. నగరంలో ఎక్కడ ఇబ్బంది లేకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. హైదరాబాద్‌లో ఉండే 141 వాటర్ లాగింగ్ పాయింట్స్ వద్ద ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు కూడా అప్రమత్తంగా ఉండాలని మార్గనిర్దేశం చేశారు. గత వారం రోజులుగా కురిసిన వర్షాలకు నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తాయని మరోసారి అలాంటి ఘటనలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు.కాగా, భాగ్యనగరానికి వాతావరణ శాఖ భారీ వర్షసూచన చేసింది. భారీ వర్షం నేపథ్యంలో ఐటీ ఉద్యోగులకు వర్క్ ఫ్రం హోమ్ కల్పించాలని సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు దిశానిర్దేశం చేశారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా సహకరించాలని ఐటీ కంపెనీలను కోరారు పోలీసులు.మరోవైపు.. హుస్సేన్ సాగర్‌కు భారీగా వరద పోటెత్తింది. ఎగువ ప్రాంతాల నుంచి ట్యాంక్‌బండ్‌కు భారీగా వరద చేరుకుంది. జీడిమెట్ల, కూకట్‌పల్లి, పికెట్ నాలాల నుంచి హుస్సేన్ సాగర్‌కు వరద ప్రవాహం ఎక్కువగా ఉంది. హుస్సేన్ సాగర్ ప్రస్తుత నీటిమట్టం 513. 34 మీటర్లుగా ఉంది. ఫుల్ ట్యాంక్ లెవెల్ చేరువలోకి హుస్సేన్ సాగర్ చేరుకుంది. తూముల ద్వారా నీటిని వదులుతున్నారు అధికారులు. మూసీ పరివాహక ప్రాంతాల్లోని ప్రజలను జీహెచ్ఎంసీ అప్రమత్తం చేసింది.

# అల్‌ఖైదా కుట్ర భగ్నం.. నలుగురు ఉగ్రవాదుల అరెస్టు

ఖురేషి, జీషన్ అలీగా గుర్తించారు. వీరంతా 20-25 ఏళ్ల లోపు వారేనని, దేశంలో భారీ కుట్రలకు వీరు ప్లాన్ చేశారని గుజరాత్ పోలీసులు తెలిపారు. వీరు సోషల్ మీడియాలో ఒకరితో ఒకరు సంబంధాలు నెరపుతున్నట్టు గుర్తించామని, తదుపరి విచారణ జరుపుతున్నామని తెలిపారు.కాగా, ఢిల్లీ పోలీసులు సైతం గతేడాది ఆగస్టులో అల్‌ఖైదా అనుబంధ టెర్రర్ మాడ్యూల్ గుట్టురట్టు చేశారు. ఉత్తరప్రదేశ్, జార?ండ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో 14 మందిని అరెస్టు చేశారు. వీరికి వివిధ రకాల ఆయుధాల వాడకంలో శిక్షణ ఇచ్చినట్టు గుర్తించారు.

# భారత్‌తో పెట్టుకుంటే ఇంతే మరి..!

పర్యాటకం కకలా వికలం అయ్యింది.. ఒకప్పుడు పర్యాటక సంపదతో బతికి బట్టకట్టిన దేశం.. ప్లీజ్ భారతీయులారా.. మా దేశాన్ని సందర్శించండి.. ఇకపై అలా అనడం.. అంటూ ప్రాధేయపడింది.. అలా అన్న దేశం ఏదో ఇప్పుడు ఓ క్లారిటీ వచ్చి ఉంటుంది.. ఆ దేశం ఏదో కాదు మాల్దీవులు.. మాల్దీవుల అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజు చేసిన వ్యాఖ్యలు రెండేళ్ల క్రితం దుమారం రేపాయి.. ఈ క్రమంలో కేంద్రంలోని మోదీ సర్కార్ అనుసరించిన తీరు.. మాల్దీవుల ఆర్థిక వ్యవస్థను దెబ్బకొట్టింది.. చివరకు మా దేశంలో పర్యటించండి అనేస్థాయికి మాల్దీవులు దిగజారేలా చేసింది.. దీనికి ప్రధాన కారణం.. ప్రధాని మోదీ అనుసరించిన విధానాలే.. ఆ తర్వాత క్రమంగా చైనాతో దగ్గరగా ఉండే.. మాల్దీవుల దేశం భారత్ తో బంధాలను మరింత పెంచుకునేందుకు చర్యలు తీసుకుంటోంది.. ఈ క్రమంలో ఆ దేశ అధ్యక్షుడు భారత్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీతో భేటీ అయి.. పలు విషయాలపై క్లారిటీ ఇచ్చి మరి తమ దేశంలో పర్యటించాలని కోరారు.. దీంతో భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ మాల్దీవుల పర్యటిస్తుండటం ప్రాధాన్యత సంతరించుకుంది.. చైనా అనుకూలుడిగా కనిపించే మొహమ్మద్ ముయిజు 2023 నవంబర్‌లో పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత దెబ్బతిన్న ద్వైపాక్షిక సంబంధాలను పునరుద్ధరించే దిశగా అడుగులు వేయడం.. ఇదే సమయంలో ప్రధానమంత్రి మాల్దీవుల పర్యటించడం కీలకమైన అడుగుగా భావిస్తున్నారు.

నాలుగు రోజుల పాటు..

ఇవాల్టి నుంచి విదేశీ పర్యటనకు ప్రధాని మోదీ సిద్ధమయ్యారు.. నాలుగు రోజులపాటు యునైటెడ్ కింగ్‌డమ్, మాల్దీవుల్లో పర్యటించనున్నారు.. ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ప్రధాని మోదీ బ్రిటన్‌కి నాలుగోసారి, మాల్దీవులకు మూడోసారి వెళ్తున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముందు %ఖఖ%కి వేళ్తారు.. ఈ పర్యటనలో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై సంతకం చేయనున్నారు. అనంతరం అక్కడి నుంచి మాల్దీవులకు వెళతారు.. జూలై 25, 26 తేదీలలో జరిగే మాల్దీవుల పర్యటన ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తోంది..

దౌత్య సంబంధాలు దెబ్బతిన్న తర్వాత మోదీ మాల్దీవుల్లో పర్యటించడం ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. మాల్దీవుల అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజు ఆహ్వానం మేరకు అక్కడికి వెళ్తున్నారు. జూలై 26న జరిగే మాల్దీవుల 60వ స్వాతంత్ర్య వార్షికోత్సవ వేడుకల్లో గౌరవ అతిథిగా పాల్గొంటారు. మాల్దీవుల స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు గౌరవ అతిథిగా, అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజు ఆతిథ్యం ఇస్తున్న తొలి విదేశీ ప్రభుత్వాధినేత మోదీ నిలవనున్నారు. 2023 చివరలో “ఇండియా అవుట్” ప్రచారం ద్వారా అధికారంలోకి వచ్చిన ముయిజు ఇప్పుడు స్వయంగా ప్రధాని మోదీతో భేటీ కానుండటం చర్చనీయాంశంగా మారింది.

ఈ పర్యటనలో భాగంగా.. ప్రధాని మోదీ అక్కడి అధ్యక్షుడు ముయిజుతో సమావేశం నిర్వహించి మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను ప్రారంభించబోతున్నారు. మాల్దీవులకు భారత్ అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా ఉంది. రక్షణ, భద్రతా సహకార సహకారాన్ని కూడా కలిగి ఉంది.. ద్వైపాక్షిక వాణిజ్యం దాదాపు 500 మిలియన్ డాలర్లు.. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం, పెట్టుబడి ఒప్పందంపై రెండు దేశాలు చర్చిస్తాయి. పునరుత్పాదక ఇంధనం, మత్స్య సంపద సహా కొత్త సహకార రంగాలపై పని చేస్తున్నాయి ఇరు దేశాలు.. మాల్దీవుల రక్షణ సామర్థ్యాన్ని పెంపొందించుకోవడంలో మాల్దీవుల రక్షణ సిబ్బందికి శిక్షణ ఇవ్వడంలో భారత్ సాయమందిస్తోంది.

# ఉప్పల్ డివిజన్ లో నెలకొన్న డ్రైనేజీ, మంచినీటి సమస్యలను పరిష్కరించాలి

## జలమండలి అధికారులను కలిసి వినతి పత్రం అందజేసిన బిజెపి నాయకులు





**ఉప్పల్, జూలై 23 ( నమస్తే హైదరాబాద్ ):** హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్, సివరేజ్ బోర్డ్ జనరల్ మేనేజర్ సంతోష్ కుమార్, డిప్యూటీ జనరల్ మేనేజర్ రజనీకాంత్ రెడ్డి లను వారం ఉప్పల్ డివిజన్ బిజెపి అధ్యక్షులు మార్నేని ఫణీంద్ర ఆధ్వర్యంలో కలిసి ఉప్పల్ డివిజన్ లోని నీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థ సమస్యలపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మార్నేని ఫణీంద్ర మాట్లాడుతూ లక్ష్మారెడ్డి కాలనీ మిషన్ భగీరథ నీటి కనెక్షన్లు కొందరికి ఇచ్చారని మరో 20 మీటర్లు ఎక్స్టెన్షన్ చేస్తే మిగతా వారికి కూడా అందుబాటులోకి వస్తాయని అధికారులకు వివరించినట్లు తెలిపారు. సబ్ స్టేషన్ ఎదురుగా గల రాఘవేంద్ర నగర్ కాలనీ నుండి లక్ష్మారెడ్డి కాలనీ వరకు డ్రైనేజీ నీరు ప్రవహిస్తున్నది నీటి సరఫరా లో డ్రైనేజ్ నీరు కలిసి కలుషితమవుతున్నాయి. భరత్ నగర్ అను ఫర్నిచర్ పక్కన గల్లీలో మంచినీటి సరఫరా రావడం లేదని, కొన్ని కాలనీలలో గత ప్రభుత్వంలో ఒక రూపాయి చొప్పున బిల్లు కట్టమని వచ్చిందని, ప్రస్తుతం ఇష్టారహితంగా 15000 నుండి 20వేల రూపాయలు వరకు బిల్లు ఇస్తున్నారని పేర్కొన్నారు. దానిపైన వివరణ కోరడం జరిగింది. వాటర్ మీటర్లు సక్రమంగా లేక అడ్డగోలుగా బిల్లు వస్తున్నాయని, పద్మావతి కాలనీ, గణేష్ నగర్ కావేరి నగర్, సెవెన్ హిల్స్ కాలనీలలో డ్రైనేజీ వ్యవస్థ, మంచినీటి వ్యవస్థ సక్రమంగా లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు షామీర్పేట్ ధర్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి తీగ విఠల్ రావు ముదిరాజ్, కోశాధికారి దువ్వల రమేష్, జూలూరి శ్రీధర్ గుప్తా, బింగి దశరథ గౌడ్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, ఈగ లక్ష్మణ్, మామిళ్ళ బాలరాజు, మినంపల్లి సురేష్ గౌడ్, పునీందర్, కట్టా కృష్ణ రెడ్డి, వెంకట్, జయరాం, సాయిరాం, కార్తీక్, పాపి రెడ్డి, సిద్ధూ రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ లో బోనాలకు భారీగా ఏర్పాట్లు..!

**-ఆలయాల వద్ద సౌకర్యాలకు రూ.30 లక్షల నిధుల మంజూరు**

**-కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి**





**ఉప్పల్, జూలై 23 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ లో బోనాలకు భారీగా ఏర్పాట్లను చేయనున్నట్లుగా కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.మహంకాళి, పోచమ్మ ఆలయాలతో పాటు ఇతర ఆలయాల వద్ద కూడా అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తామన్నారు. బోనాలను పురస్కరించుకొని డివిజన్ కు రూ.30 లక్షల నిధులను మంజూరు చేయించినట్టుగా చెప్పారు.ప్రతి ఆలయం వద్ద లైట్లు, పారిశుద్ధ్యం, మంచినీరు, ఇతర అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తామన్నారు. బుధవారం పలు విభాగాల అధికారులతో కలిసి రజిత పరమేశ్వర్ రెడ్డి డివిజన్ లోని పలు ఆలయాలను సందర్శించి కల్పించాల్సిన సౌకర్యాలను గురించి చర్చించారు.

కార్యక్రమంలో ఈ.ఈ. హరిలాల్ , డి.ఈ. వెనీల్ గౌడ్ , డిఈ చందన , ఏ.ఈ. రాజ్ కుమార్ , ఎంటమాలజీ ఏఈ నరేష్ రెడ్డి , జిహెచ్ఎంసి ఎలక్ట్రికల్ డిఈ రవీందర్ ,ఆలయ కమిటీ సభ్యులు బిక్కు మల్ల అంజయ్య,గుప్తా, ఈగ ఆంజనేయులు ముదిరాజ్, మహంకాళి దేవాలయ చైర్మన్ తేల్కల మోహన్ రెడ్డి, గౌరిగే ఐలయ్య, గుజ్జు భాస్కర్, ఎర్ర నరసింహ, లింగంపల్లి రామకృష్ణ, సల్ల ప్రభాకర్ రెడ్డి, సుంకు శేఖర్ రెడ్డి,మంద మురలీకృష్ణ రెడ్డి,శాగా శేఖర్, శ్రీకాంత్ గౌడ్, గుమ్మడిల్లి కృష్ణ, మీనంపల్లి అండలు,మాశెట్టి రాఘవేంద్ర, అలుగుల అనిల్ కుమార్, మహంకాళి రాజు ముదిరాజ్,పూజారి హనుమంతు, అల్వాల్ భాస్కర్, వెంకటేష్ సెట్, మేనంపల్లి శ్రీశైలం, మేనంపల్లి సురేష్, బింగి దశరథ గౌడ్, మహంకాళి సాయిలు,కుశంగల సతీష్ ముదిరాజ్, సత్యనారాయణ, విజయ్ కుమార్, సతీష్ గౌడ్, నవీన్ గౌడ్, రంగుల శేఖర్,కావాలి రాము, స్వీట్ హౌస్ రాజు, గిరి ముదిరాజ్, కుమ్మరి సాయి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ముంపు ప్రాంతాల్లో మున్సిపల్ అధికారులతో కలిసి పర్యటించిన మల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు కప్పర సాయికిరణ్ గౌడ్



**ఉప్పల్, జూలై 23( నమస్తే హైదరాబాద్ ):**ఇటీవల కురుస్తున్న వర్షాల వల్ల లోతట్టు ప్రాంతాల ఇళ్ళలోకి నీరు వస్తున్న సమస్యలను మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయి కిరణ్ గౌడ్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి వారితో కలిసి బుధవారం కాలనీలలో పర్యటించారు. గ్రీన్ హిల్స్ కాలనీ ఫేస్-2 లో వర్షపు నీరు నిలవకుండా శాశ్వత పరిష్కారానికై కప్పర సాయికిరణ్ చొరవతో అధికారులు అధికారులు శాశ్వత పరిష్కారం చేశారు. పలు కాలనీ లో నిధులు మంజూరైన పనులను తొందరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లు కు కాప్రా కమిషనర్ జగన్ ఆదేశాలిచ్చారు. ఈ సందర్భంగా కప్పరా సాయికిరణ్ గౌడ్ మాట్లాడుతూ ముంపు ప్రాంతాలు ఉన్న కాలనీలో వర్షపు నీరు సక్రమంగా వెళ్లేలా అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమం లో కాప్రాఏసీపీ కృష్ణ మోహన్, డి. ఈ. రూప, ఏ ఈ. స్రవంతి, వాటర్ బోర్డు ఏఈ. శ్రీరాజ్ , కాలనీ అధ్యక్షులు విజయ్, అల్తాఫ్, మురళి కాలనీ వాసులు పాల్గొన్నారు.

# రామంతాపూర్ లో ఇంటికి నిప్పు

## -బాధిత కుటుంబాన్ని పరామర్శించిన పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్, జూలై 23 ( నమస్తే హైదరాబాద్):**రామంతాపూర్ లోని ఇందిరానగర్ కు చెందిన శ్రీనివాస్ ఇంటికి గుర్తు తెలియని వ్యక్తులు పెట్రోల్ పోసి నిప్పు పెట్టారు. దీంతో ఇంట్లో ఉన్న రెండు ద్విచక్రవాహనాలు కాలి పోయాయి.

-బాధిత కుటుంబానికి అండగా నిలిచిన పరమేశ్వర్ రెడ్డివిషయం తెలుసుకున్న ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.ఈ చర్యకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వెంటనే గుర్తించి నింధితులను అరెస్టు చేయాలన్నారు. బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ ఘటన జరిగినప్పుడు ఎవ్వరు ఇంట్లో లేకపోవడంతో ప్రమాదం తప్పిందని శ్రీనివాస్ కుటుంబ సభ్యులు వాపోయారు.

ఈ కార్యక్రమం లో ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ ,బుల్లెట్ అశోక్,కశ్మల్లా శంకర్,ఉపేందర్ రెడ్డి,భాస్కర్,సందీప్,అధినారాయణ,షకీల్,సాయి ,చోటు ,బొట్టు రామ్ పాల్గొన్నారు.



# ఈ నెల 26 న మల్లాపూర్ లో బీఆర్ఎస్వీ కార్యకర్తలకు శిక్షణా తరగతులు

## - మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు ల అధ్యక్షతన





**ఉప్పల్, జూలై 23 ( నమస్తే హైదరాబాద్):** ఈ నెల 26 వ తేదీన ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని మల్లాపూర్ డివిజన్ లో ఈ నెల 26వ తేదీ వి ఎన్ ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో కేటీఆర్, హరీష్ రావు అధ్యక్షతన జరగనున్న శిక్షణ కార్యక్రమం జరగనుంది. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న విష ప్రచారాలను తిప్పికొట్టేందుకు అవసరమైన విషయాలను వీఆర్ఎస్ విద్యార్థి విభాగానికి కేటీఆర్, హరీష్ రావు లు హాజరై వివరించనున్నారు. డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం సన్నాహక సమావేశం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ మల్కాజ్ గిరి పార్లమెంట్ ఇంఛార్జి రాగిడి లక్ష్మారెడ్డి నిర్వహించారు. బి ఆర్ ఎస్ వి శిక్షణ తరగతులు జయప్రదమయ్యేందుకు నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ , మీర్ పేట హౌసింగ్ బోర్డు డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ అంజయ్య, బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయి జెన్ శేఖర్, ప్రవీణ్ ముదిరాజ్, నాగేశ్వర్ రావు, అరిటికాయల భాస్కర్, బేతాళ బాలరాజు, పిల్లి నాగరాజు, బి ఆర్ ఎస్ వి నాయకులు జై కృష్ణ, సంపత్ ,దినేష్, అద్వైత్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికులకు సేఫ్టీ కిట్లు అందించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్.



**నమస్తే హైదరాబాద్(కూకట్ పల్లి)**ప్రతిరోజు ఎండనక,వాననక పనిచేసే పారిశుధ్య కార్మికుల కొరకు ప్రభుత్వం అందించిన శానిటేషన్ సేఫ్టీ కిట్లను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ చేతులమీదుగా పారిశుధ్య కార్మికులకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులకు కావాల్సిన సేఫ్టీ కిట్స్ ను పంపిణీ చేసినట్లు తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజలు ఆరోగ్యకరమైన వాతావరణంలో జీవించే విధంగా విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులను అభినందించారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు కార్మికులు వారి ఆరోగ్యం పట్ల కూడా శ్రద్ధ తీసుకుని ప్రభుత్వం అందించిన సేఫ్టీ కిట్లను ప్రతి పారిశుధ్య కార్మికుడు ధరించి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజలు కూడా చెత్త, వ్యర్థాలను రోడ్లపై వేయకుండా పారిశుధ్య నిర్వహణకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, శివరాజ్ గౌడ్, ఎస్.ఎఫ్.ఏ వెంకట్ రెడ్డి, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# సాహిత్యంతో సామాజిక ప్రయోజనం

## - తెలంగాణా సాహిత్య అకాడమీ కార్యదర్శి డా.ఎన్.బాలాచారి

**అనర్ఘ కవితానిధి దాశరథి - ఆచార్య పిల్లలమర్రి రాములు**

**అక్షరాన్ని అగ్నిధారగా మలచుకొన్న మహాకవి దాశరథి - ఆచార్య చింతకింది కాశీం**






**ఉప్పల్, జూలై 23 ( నమస్తే హైదరాబాద్):** మహాకవి దాశరథి కృష్ణమాచార్య శతజయంతి సందర్భంగా తెలంగాణా సాహిత్య అకాడమీ, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఉప్పల్, తెలుగు శాఖ సంయుక్త ఆధ్వర్యంలో "అక్షర శరథి దాశరథి - దాశరథి సాహిత్య సమాలోచన" అనే అంశంపై ఒక రోజు జాతీయ సదస్సు ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల ప్రిన్సిపల్ డా.కె.విజయ్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ప్రారంభ సమావేశంలో ముఖ్య అతిథిగా తెలంగాణా సాహిత్య అకాడమీ కార్యదర్శి డా.నామోజు బాలాచారి , విశిష్ట అతిథిగా కేంద్రీయ విశ్వవిద్యాలయం హైదరాబాద్ తెలుగు శాఖాధ్యక్షులు, డా.పిల్లలమర్రి రాములు , ఆత్మీయ అతిథిగా తెలంగాణా భాషా చైతన్య సమితి సంపాదకులు డా .వి.జయప్రకాష్ లు పాల్గొన్నారు.

సాహిత్యం వల్ల కలిగే సామాజిక ప్రయోజనం విద్యార్థులకు చేరేలా రాష్ట్ర వ్యాప్తంగా సాహిత్య సదస్సులకు అండగా ఉండామని ముఖ్య అతిథి తెలంగాణా సాహిత్య అకాడమీ కార్యదర్శి డా.ఎన్.బాలాచారి పేర్కొన్నారు. అనర్ఘ కవితానిధిగా దాశరథి అని ఆచార్య పిల్లలమర్రి రాములు పేర్కొన్నారు.ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా ప్రముఖ విమర్శకులు, ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య చింతకింది.కాశీం, డా.బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం తెలుగు శాఖాధ్యక్షులు,డా.ఎన్ రజిని లు పాల్గొన్నారు. అక్షరాన్ని అగ్నిధారగా మలచుకొన్న మహాకవి దాశరథి అని కీర్తించారు.అక్షర శరథి దాశరథి పేరున జరుగుతున్న దాశరథి సాహిత్య సమాలోచన సదస్సులకు అధ్యక్షులుగా ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డా.ఎస్ రఘు, హైదరాబాదు కేంద్రీయ విశ్వవిద్యాలయం నుండి డా.బాశెట్టి లత , ప్రభుత్వ సిటీ కళాశాల, నయాపూల్ నుండి డా.కోయి కోటేశ్వరరావు వ్యవహరించారు.

పత్రసమర్పణ చేసిన ప్రముఖులలో డా.నాళేశ్వరం శంకరం, (తెలంగాణా రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు), డా.వి.శంకరయ్య (తెలంగాణా రచయితల సంఘం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి), డా.తిరునగరి శరత్చంద్ర (కవి, దాశరథి సినిమా గీతాలపై పరిశోధకులు, నిజాం కళాశాల), కవులు, రచయితలు, రెండు తెలుగు రాష్ట్రాల వివిధ ప్రభుత్వ డిగ్రీ కళాశాలల తెలుగు అధ్యాపకులు, కవులు, రచయితలు, పరిశోధక విద్యార్థులు, సాహిత్య అభిమానులు ఉన్నారు.

ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన మొట్ట మొదటి జాతీయ సదస్సులో సాహిత్య అభిమానులందరూ ఉత్సాహంగా పాల్గొని అక్షర శరథి దాశరథికి శతజయంతి నివాళులు అందించారు. అతి త్వరలో సదస్సులో సమర్పించబడిన వ్యాసాలతో ప్రత్యేక సంచిక ప్రచురించనున్నామని సంచాలకులు జల్దా విశ్వనాథ్ కుమార్ ప్రకటించారు.

# కార్మికునికి నష్టపరిహారం ఇప్పించిన బి.ఆర్.టి.యు రాష్ట్ర కార్మిక నాయకుడు రవి



**కూకట్ పల్లి (నమస్తే హైదరాబాద్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రంగారెడ్డి నగర్ గాంధీనగర్ ఇండస్ట్రీ ఏరియాలో "ప్రేరనీ ఇండస్ట్రీస్" లో రంజన్ కుమార్ అనే కార్మికుడు గత కొన్ని సంవత్సరాల నుంచి పనిచేసేవారు, రోజులాగే కంపెనీ లో పనిచేస్తుండగా రంజన్ కుమార్ కు ఎడమ చేతి బొటనవేలు తెగింది. వెంటనే అక్కడున్న తోటి కార్మికులు అలాగే కంపెనీ యొక్క యజమాన్యం హాస్పిటల్ కి తీసుకెళ్లి చికిత్స చేయించి , రంజన్ కుమార్ అనే కార్మికుడిని ఇంటికి పంపించారు. ఆ తర్వాత పలుమార్లు కంపెనీ యజమాన్యాన్ని తగిన న్యాయం చేయాలని అడిగినా రంజన్ కుమార్ పట్ల నిర్లక్ష్యం వహిస్తూ తనను ఏదో రకంగా కంపెనీ యజమాన్యం ఇబ్బంది పెడుతూ పంపించేవారు, అడిగి అడిగి విసుగు చెందిన కార్మికుడు రంజన్ కుమార్ కు ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే కార్మికులకు న్యాయం చేస్తారని తోటి కార్మిక మిత్రుల ద్వారా తెలుసుకొని, బి.ఆర్.టి.యు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి గురించి తెలుసుకొని తన కార్యాలయం వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు. వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి హుటాహుటిన " ప్రేరణి ఇండస్ట్రీస్" కంపెనీ వద్దకు బయలుదేరి యజమాన్యంతో పలుమార్లు చర్చించి కార్మికుడికి రంజన్ కుమార్ కు నష్టపరిహారం (ఒక లక్ష నలభై వేల) రూపాయలు ఇప్పించడం జరిగింది. కార్మికుడు రంజన్ కుమార్ మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# టిపిసిసి ఉపాధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ చేతుల మీదుగా దివ్యాంగురాలికి వీల్ చైర్.





**కూకట్ పల్లి (నమస్తే హైదరాబాద్):** కూకట్ పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, వివేకానంద నగర్ మస్తాన్ రెడ్డి మరోసారి మానవత్వం చాటుకున్నారు. కాలనీకి చెందిన దివ్యాంగురాలికి అండగా నిలిచారు. టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ చేతుల మీదుగా రోడ్డు నెంబర్ 10లో నివాసం ఉండే పి.సన్యాసి రావు కూతురు కృష్ణవేణికి వీల్ చైర్ అందించారు. తన అభిమాన నాయకుడు బండి రమేష్ జన్మదినం సందర్భంగా ఆయన చేతుల మీదుగానే వీల్ చైర్ అందించినందుకు సంతోషంగా ఉందని మస్తాన్ రెడ్డి చెప్పారు. దివ్యాంగురాలికి వీల్ చైర్ సాయం చేసిన మస్తాన్ రెడ్డిని ఈ సందర్భంగా బండి రమేష్ అభినందించారు. సేవా కార్యక్రమాలతోనే ప్రజల్లో గుర్తింపు వస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, శివ చౌదరి, రమణ, జమీల్ భాయ్, సాజిద్, కాంగ్రెస్ డివిజన్ సీనియర్ నాయకుడు రవీందర్ ముదిరాజ్, ఆది నారాయణ, సతీష్ రెడ్డి, బొంత రవి, సత్య నారాయణ, పవన్ కుమార్, రమేష్ ఆచారీ, అనిల్ తో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు, కాలనీ వాసులు ఈ వేడుకలో పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పులగం బావి తండా ప్రాథమిక పాఠశాలలో నోటు పుస్తకాల పంపిణీ




**నమస్తే హైదరాబాద్ :** నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పులగం బావితండా ప్రాథమిక పాఠశాలలో నోటు పుస్తకాల పంపిణీ కార్యక్రమం క్లబ్ అధ్యక్షులు గుండ్రెడ్డి సైదిరెడ్డి అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యాభివృద్ధికి తోడ్పడుతుంది విద్యార్థులు మంచి విద్యను అభ్యసించి ఉన్నత స్థాయిలో ఎదిగి భవిష్యత్తులో మీరు కూడా సమాజానికి సహాయపడే వ్యక్తులుగా మారాలని ఆకాంక్షిస్తున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు సూర్యనారాయణ రెడ్డి, చిత్రం విశ్వనాథ్, కొణతం ఆదిరెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఈనెల 26న ప్రకృతి వైద్యం.. ఆరోగ్య సదస్సు



**హైదరాబాద్, జూలై 23 ( నమస్తే హైదరాబాద్ ):** ఈనెల 26న ప్రకృతి వైద్యం ఆరోగ్య సదస్సు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సిద్ధార్థ ప్రకృతి ఆరోగ్య కేంద్రం నిర్వాహకులు సయ్యద్ ఇమామ్, చింత రెడ్డి. వీరారెడ్డి, ఎం నరసయ్య లు తెలిపారు. బుధవారం వారు పోస్టర్ ను ఆవిష్కరించి మాట్లాడుతూ ప్రకృతి వైద్యాన్ని ప్రోత్సహించడానికి ఈ ఆరోగ్య సదస్సును ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఈ సదస్సుకు ప్రముఖ ప్రకృతి ప్రేమికుడు కవి జయరాజు, మోటివేటర్ దామోదర్ లతోపాటు ప్రముఖ ప్రకృతి డాక్టర్లు ఈ సదస్సు కు హాజరుకానున్నారని వారు వెల్లడించారు. అమీర్పేట మెట్రో స్టేషన్ సమీపంలోని వాసవి ఎంపీఎం గ్రాండ్ బిల్డింగ్ లో గల గ్రేటర్ ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ కార్యాలయంలో ఈ సదస్సు ఉన్నట్లు వారు తెలిపారు. ఈ సదస్సుకు ఆరోగ్యాభిలాషులందరూ హాజరుకావాలని వారు విజ్ఞప్తి చేశారు.

## నేడు విద్యుత్ సరఫరా అంతరాయం

**ఘట్కేసర్ జూలై 23(నమస్తే హైదరాబాద్)**మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో గురువారం (24.07.25) ఘట్కేసర్ ఏ ఈ యశ్వంత్ తెలిపిన ప్రకారం ఉదయం10.00 నుండి 11.30 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, యన్నంపేట్, ఇస్మాయిల్ ఖాన్ గూడ.ఉదయం10.00 నుండి 10.30 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, కె.ఎల్.ఆర్ కాలనీ, యమనం పేట్ అండ్ ఘనపూర్ ఇండస్ట్రియల్ ఏరియా. ఉదయం11.30 నుండి 13.00 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, బాలాజీ నగర్.

మధ్యాహ్నం 12.00 నుండి 13.00 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, కొండాపూర్.

మధ్యాహ్నం 14.00 నుండి 17.00 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, ఔషపూర్.

పోచారం మున్సిపల్ పరిధిలో గురువారం(24.07.25) పోచారం ఏఈ ప్రదీప్ తెలిపిన ప్రకారం ఉదయం10.30 నుండి 1200 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, అన్నోజిగూడ, ఎస్ ఎల్ ఎన్ ఎస్ కాల్ మీ, ఎల్ఐజి, జైపూరీ కాలనీ, సత్య నగర్ కాలనీ, సాయి నగర్ కాలనీ, ఇందిరానగర్ ఓల్డ్ విలేజ్.

విద్యుత్ అంతరాయం కి చింతిస్తూ, ప్రజలు సహకరించగలరు.

## వరంగల్ ఆర్టీసీ బస్టాండ్ లో సంబరాలు




**వరంగల్ జులై 23 నమస్తే హైదరాబాద్** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ 200 కోట్ల ఉచిత ప్రయాణాలు చేసుకున్న సందర్భంగా వరంగల్ ఆర్టీసీ బస్టాండ్ లో ఏర్పాటు చేసిన సంబరాల్లో ముఖ్య అతిథిగా రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ హాజరై నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ సత్య శారదా, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ చాహాత్ బాజ్ పాయి లతో కలసి కేక్ కట్ చేసి ఘనంగా సంబరాలు నిర్వహించారు.

మహాలక్ష్మితో మహిళా సాధికారత పై నిర్వహించిన పోటీల్లో విజేతలకు ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ బహుమతులు అందజేశారు.

## డ్రైనేజీ సమస్యను పరిశీలించిన కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా కృషి చేస్తున్నామని మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అన్నారు. మియాపూర్ డివిజన్ పరిధిలోని మియాపూర్ డివిజన్ పరిధిలోని ముజాఫర్ హైహ్మద్ నగర్ కాలనీ నుండి దీప్తి శ్రీ నగర్ కాలనీ వరకు తలెత్తిన డ్రైనేజ్ సమస్యను బుధవారం జలమండలి అధికారులు జనరల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి ,డీజీఎం నారాయణ లతో కలిసి కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ డివిజన్ లో డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారాన్నందించే దిశగా పనులు చేపడుతున్నట్లు తెలిపారు.మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యతనిస్తూ ఆదర్శవంతమైన కాలనీలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ శిరీష, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలను ప్రారంభించిన ఎమ్మెల్యే





**నమస్తే హైదరాబాద్(కూకట్ పల్లి):**బుధవారం కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డితో కలిసి బాల నగర్ డివిజన్ దిల్ ఖుష్ నగర్ లో ప్రభుత్వ పాఠశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం.కృష్ణారావు మాట్లాడుతూ కాలనీ వారి కోరిక మేరకు ఇక్కడున్న పిల్లలకి ఇబ్బంది కలగకుండా ఈ ప్రాంతంలో స్కూలు ఏర్పాటు చేయడం జరిగిందని విద్యార్థులు కష్టపడి చదువుకుని తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చాలని సూచించారు.తల్లితండ్రులు కూడా విద్యార్థులను వారికున్న ఆసక్తిని గమనించి ఆయా పాఠ్యాంశాలలో నైపుణ్యం పెంచే విధంగా ప్రోత్సహించాలని చదువు, క్రీడలు ,సాంస్కృతిక అన్ని రంగాల్లో కూడా విద్యార్థులు ముందుండేలా ఉపాధ్యాయులు తల్లిదండ్రులు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ హరీష్ చంద్ర,ప్రధానోపాధ్యాయులు,అరుణ జ్యోతి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మానిఫెస్టోలో పెట్టిన రేషన్ డీలర్ల గౌరవ వేతనాన్ని ప్రభుత్వం ప్రకటించాలి.

### జనగాం జిల్లా అధ్యక్షుడు కిరణ్ కుమార్ రెడ్డి





**జనగాం (నమస్తే హైదరాబాద్ )** జనగాం గాయత్రి ఫంక్షన్ హాల్ లో తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం “విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం జరిగింది. ఇట్టి సమావేశం రాష్ట్ర అధ్యక్షులు బత్తుల రవేశ్ బాబు నాయకత్వంలో నిర్వహించుకున్నాము. ఇట్టి సమావేశానికి హాజరైన రాష్ట్ర,జిల్లా కార్యవర్గ ప్రతినిధులు,డీలర్లు చర్చించి తీర్మానించిన అంశాలు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు గడుస్తున్నా... రేషన్ డీలర్ల కొరకు ఎన్నికల ముందు మానిఫెస్టోలో పెట్టిన “గౌరవ వేతనాన్ని” ఇంతవరకు ప్రకటించకపోవడం అత్యంత బాధాకరమని సమావేశానికి హాజరయిన వివిద జిల్లాల అధ్యక్షులు,ప్రదాన కార్యదర్శులు,రాష్ట్ర జిల్లా కార్యవర్గ ప్రతినిధులు పేర్కొన్నారు.

గత మార్చి నెల వరకు జరిగిన దొడ్డు బియ్యం పంపిణీ సమయంలో కార్డుదారులు తమ బియ్యాన్ని దళారులకు అమ్ముకున్నా, చాలా నిందలు డీలర్లు కూడా మోశారు. కానీ ఇప్పుడు సన్నబియ్యాన్ని నూటికి నూరు శాతం తీసుకుపోయి తింటున్నరు. ఇప్పుడు డీలర్లుగా మచ్చలేకుండా గల్లా ఎగరేసి పంపిణీ చేస్తున్నాం. ప్రజాపంపిణీ సంస్థను దేశం లోనే అగ్రగామిగా నిలబెట్టినం. మరిప్పుడు డీలర్ల సమస్యలెందుకు తీర్చరు. అడిగేవాడుంటేనే పెట్టేవాడు ముందుకొస్తడు. కావున సమస్యల్ని సానుకూలంగా పరిష్కరించుకునేందుకు సమయం ఆసన్నమయిందని, అంచెలంచెలుగా నియోజకవర్గాలవారీగా నేతల దృష్టికి, అమాత్యుల దృష్టికి గౌరవ వేతనాన్ని ఇతర ప్రదాన సమస్యలను తీసుకుపోవాలని సమావేశంలో తీర్మాణించడం జరిగింది.

2017 లో ఇందిరా పార్క్ వద్ద బత్తుల రమేశ్ బాబు నిరాహార దీక్ష శిబిరం లో, 2018 ఎన్నికల బహిరంగ సభ లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే రేషన్ డీలర్లకు వెంటనే గౌరవ వేతనాన్ని ప్రకటిస్తానని మాట్లాడిన ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇప్పుడు సంబంధిత పౌరసరఫరాల మంత్రిగా పనిచేస్తున్నప్పటికీ డీలర్ల గురించి కనీసం పట్టించుకోకపోవడం అత్యంత బాధాకరమని సమావేశంలో ప్రకటించడం జరిగింది.

అల్ప స్థాయి అలాట్మెంట్ ఉన్న రాష్ట్రంలోని మెజారిటీ గ్రామీణ డీలర్లకు ఆర్థిక న్యాయం జరుగాలంటే గౌరవ వేతన సాధనతోనే సాద్యం. కావున మానిఫెస్టో లో పెట్టిన గౌరవ వేతనం సాదన కొరకు దశలవారీ గాంధేయ పోరాటాన్ని ప్రారంభిస్తే తప్పా పాలకులు కనికరించరని ఈనాటి సమావేశం ద్వారా ప్రతినిధులు తమ అభిప్రాయాలను వ్యక్తపరచడం జరిగింది.

తెలంగాణ లో సంఘంఅంటే ఇది అని, సంఘంఅర్థాన్ని, సంఘం ఉనికిని డీలర్లకు పరిచయం చేసింది బత్తుల రమేశ్ బాబు. డీలర్లకు ఉద్యమం, ర్యాలీ, నిరాహారదీక్ష, నిరసన, బైఠాయింపు, రాస్తారోకో, బంద్, నల్లబాడ్జీ, బిక్షాటన మొదలగు అన్ని ఆయుధాలను ఇచ్చింది రమేశ్ బాబు.గౌరవ వేతనాన్ని కొందరు కుట్రపూరితంగా తొక్కి అణచివేయాలని చూసినా గౌరవ వేతనాన్ని మానిఫెస్టో లో పెట్టే స్థాయికి తీసుకువచ్చింది. రమేశ్ బాబు పోరాట స్ఫూర్తి-అతని కార్యవర్గం ఆచరణ. కావున బత్తుల రమేశ్ బాబు నాయకత్వంలో మాత్రమే డీలర్లకు గౌరవ వేతనం లభిస్తుందన్నది మా కార్యవర్గ ప్రతినిధుల, డీలర్ల ప్రగాడ విశ్వాసం.

కాంగ్రెస్ పార్టీ మ్యానిపెస్టో ద్వారా ప్రకటించిన విధంగా డీలర్లకు కనీస గౌరవ వేతనాన్ని సాధించుకోవడం. కమీషన్ రూ:300/- లకు పెంచుకునేందుకుగాను ప్రణాళికాబద్ధంగా పని చేయాలని నిర్ణయించడం జరిగింది.

రాష్ట్ర అద్యక్షుని యెక్క ఏకనాయకత్వ ఎన్నికలకు వెళ్లాలని సమావేశం ఎకగ్రీవంగా తీర్మానించింది.

అంతేగాకుండా గత ప్రభుత్వం తీర్చలేకపోయిన డీలర్ల యొక్క ప్రధాన సమస్యలైన....

రేషన్ షాపులను మిని సూపర్ మార్కెట్లుగా గుర్తించి మరిన్ని నిత్యావసర సరుకులను పేద ప్రజలకు అందుబాటులోకి తేవాలి.

దుమ్ము, దూళితో తరుచూ అనారోగ్యం పాలవుతున్న రేషన్ డీలర్ల కుటుంబాలకు హెల్త్ కార్డులు జారీ చేయాలి.

బియ్యం దిగుమతి చార్జీలను ప్రభుత్వమే భరించాలి.

రేషన్ డీలర్ చనిపోతే రేషన్ డీలర్ కుటుంబానికి దహన సంస్కారాలకు రూ.30000 చెల్లించాలి.

గత 10 సం.లుగా పేరుకుపోయిన పాత బకాయిలను వెంటనే చెల్లించాలి.

మొదలగు ఇతర ప్రదాన డిమాండ్ లను కూడా సాధించుకోవాలని ఈనాటి సమావేశం లో తీర్మాణించడం జరిగింది.

సమావేశంలో రాష్ట్ర అద్యక్షులు బత్తుల రమేశ్ బాబు, జనగామ జిల్లా అద్యక్షులు కిరణ్ కుమార్ రెడ్డి, వివిద జిల్లాల అద్యక్షులు రెడ్డిమల్ల హన్మాండ్లు,సాదిక్ పాష ,దారావత్ మోహన్,లక్ష్మినారాయణ,యాదగిరి,రవినర్సయ్య, మోహన్,రమేశ్,సంద్యారెడ్డి, మోహన్, వెంకట రమణ,భాను, భద్రయ్య, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

# రైతులను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం సరికాదు.!

### ప్రభుత్వం 4500 ఎకరాలు మాత్రమే సరిపోతుంది అని కలెక్టర్ గారు చెప్పింది వాస్తవం కాదా

### 20,000 ఎకరాలు తీసుకుంటున్నారని వైసిపి నాయకులు అసత్య ప్రచారాలు ఎందుకు చెబుతున్నారు

### వైసిపి ప్రభుత్వంలో రైతులకు ఇచ్చిన - కాలనీలో రోడ్లు వేసింది మా ప్రభుత్వమే



రైతులను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం సరికాదు.. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు నెల్లూరు కంచర్ల మల్లికార్జునరావు క్రైమ్ కోటర్ ప్రతినిధి,జిల్లాకు వచ్చిన పరిశ్రమలను జే టాక్స్ పేరుతో తరిమివేసిన మాట వాస్తవం కాదా అని వైసిపి ఎమ్మెల్సీ తూమాటి మాధవరావును కందుకూరుఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు నిలదీశారు.నెల్లూరు లో బుధవారం జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ అధ్యక్షతన జరిగిన జిల్లా సమీక్ష సమావేశంలో జిల్లా ఇంచార్జ్ మంత్రివఎన్ ఎండి ఫరూక్ జిల్లా మంత్రులు పొంగూరు నారాయణ, ఆనం రామ నారాయణ రెడ్డి , జిల్లా ఇతర శాసనసభ్యులు ప్రజా ప్రతినిధులతో కలిసి బుధవారం హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం జిల్లాకు వచ్చిన పరిశ్రమలన్నిటిని బెదిరించి పంపించిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు.. గతంలో 2018లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో జిల్లాకు వచ్చిన భారీ పరిశ్రమ ఏపీపి తరిమివేసినది మీ వైసిపి ప్రభుత్వమే కదా అని ఘాటుగా విమర్శించారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మీద నమ్మకంతో రాష్ట్రానికి మరియు జిల్లా కి భారీ పరిశ్రమలు వస్తున్నాయని, అది చూసి ఓర్చుకోలేని వైసిపి ప్రభుత్వం ఏదో విధంగా బురద జల్లే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు.ఇండోసోల్ కంపెనీకి సంబంధించి కరేడు ప్రాంతంలో మొత్తం 19 గ్రామాలు ఉండగా 3 గ్రామాల్లో కేవలం 4,500 మాత్రమే ప్రభుత్వం తీసుకుంటుందని, మూడు పంటలు పండే భూములు జోలికి వెళ్ళబోమని జిల్లా కలెక్టర్ తెలియజేశారని ఆయన తెలిపారు.కానీ వైసీపీ ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు రైతులు తప్పుదోవ పట్టించేందుకు ప్రభుత్వం 20,000 ఎకరాలు తీసుకుంటుందని రైతుల్లో లేనిపోని అపోహలు సృష్టిస్తున్నారని విమర్శించారు.గత ప్రభుత్వంలో రామాయపట్నం పోర్టు నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ కాలనీ కేటాయిస్తే కనీసం వారికి మౌలిక వసతులు కల్పించడంలో వైసీపీ ప్రభుత్వం విఫలమైందని, కూటమి ప్రభుత్వం వచ్చాక ఆ కాలనీలో నూతనంగా సిమెంట్ రోడ్లు డ్రైన్లు నిర్మించామని తెలిపారు.కరేడు ప్రాంతంలోని రైతులు వారికి నచ్చిన చోట ఆర్ అండ్ ఆర్ కాలనీ నిర్మించి అన్ని మౌలిక వసతులు కల్పించాక మాత్రమే పరిశ్రమల కోసం ప్రభుత్వం భూమి తీసుకుంటుందని తెలియజేశారు.

# రైతుల పంటలను కాపాడే బాధ్యత ప్రభుత్వానిది.

**రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు**

**వర్షభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో ఆన్, ఆఫ్ పద్దతిలో నీటి విడుదల.**



**ధర్మసాగర్ జూలై 23( నమస్తే హైదరాబాద్ )**కాలువల ద్వారా వచ్చే నీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని స్టేషన్గన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు అన్నారు హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో ఉన్న రిజర్వాయర్ నుండి సౌత్ కెనాన్ ద్వారా బుధవారం సాగునీరు విడుదల చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవాదుల ఎత్తిపోతల పథకం ద్వారా నియోజకవర్గంలోని ప్రతి ఎకరానికి సాగు నీరు అందిస్తామని తెలిపారు

ధర్మసాగర్ రిజర్వాయర్ సౌత్ కెనాల్ కింద 12డిస్టిబ్యూటరీస్ ద్వారా 1లక్షా 6వేల ఎకరాలకు సాగు అందనున్నట్లు తెలిపారు. ఈ కెనాల్ ద్వారా ధర్మసాగర్, ఐనవోలు, జఫర్ గడ్, హసన్ పర్తి మండలాలకు సాగు నీరు అందుతుందని తెలిపారు. ఈ ఏడాది తెలంగాణ వ్యాప్తంగా వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని, ఇప్పటి వరకు సరైన వర్షపాతం నమోదు కాలేదని అన్నారు. రైతులు నార్లు వేసుకొని వర్షం కోసం ఎదురుచూస్తున్నారని, రైతులు నాట్లు వేసుకోవడానికి సాగు నీరు అందించడానికి ఈ రోజు నీటిని విడుదల చెసినట్లు తెలిపారు. రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రైతుల పంటలను కాపాడే బాధ్యతప్రభుత్వానిదని హామీ ఇచ్చారు. రైతులు కాలువల ద్వారా వచ్చే నీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతుల పంటలను కాపాడేందుకు ఆన్, ఆఫ్ పద్దతిలో 10రోజుల పాటు నీటిని విడుదల చేసి మరో పది రోజులు నీటి విడుదల ఆపనున్నట్లు తెలిపారు. ఈ విధంగా పంటలకు సాగు నీరు అందిస్తామని ఇందుకు రైతులు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నీటి పారుదల శాఖ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## చాడ సరితా రెడ్డి చిత్రపటానికి నివాళు లర్పించిన మాజీ మంత్రి హరీష్ రావు



**వేలేరు(నమస్తే హైదరాబాద్) :**వేలేరు మాజీ జెడ్పీటీసీ చాడ సరిత రెడ్డి గారి చిత్రపటానికి నివాళులు అర్పించిన తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి వర్యులు తన్నీరు హరీష్ రావు మాజీ మంత్రివర్యులు సతవతీ రాథోడ్ , తొలి మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య హుజరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మండల నాయకులు గ్రామ నాయకులు మహిళలు పాల్గొన్నారు.

# రైతుల పంటలను కాపాడే బాధ్యత ప్రభుత్వానిది. ఎమ్మెల్యే కడియం శ్రీహరి





**ధర్మసాగర్ ,జూలై 23 (నమస్తే హైదరాబాద్ ):** ధర్మసాగర్ రిజర్వాయర్ నుండి సౌత్ మెయిన్ కెనాల్ ద్వారా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్. నాగరాజు కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి పంట పొలాలకు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా గోదావరి జలాలకు ప్రత్యేక పూజలు చేసి, షేటర్లు ఓపెన్ చేసి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ ధర్మసాగర్ రిజర్వాయర్ సౌత్ కెనాల్ కింద 12డిస్టిబ్యూటరీస్ ద్వారా 1లక్షా 6వేల ఎకరాలకు సాగు అందనున్నట్లు తెలిపారు. ఈ కెనాల్ ద్వారా ధర్మసాగర్, ఐనవోలు, జఫర్ గడ్, హసన్ పర్తి మండలాలకు సాగు నీరు అందుతుందని తెలిపారు. ఈ ఏడాది తెలంగాణ వ్యాప్తంగా వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని, ఇప్పటి వరకు సరైన వర్షపాతం నమోదు కాలేదని అన్నారు. రైతులు నార్లు వేసుకొని వర్షం కోసం ఎదురుచూస్తున్నారని, రైతులు నాట్లు వేసుకోవడానికి సాగు నీరు అందించడానికి ఈ రోజు నీటిని విడుదల చెసినట్లు తెలిపారు. రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రైతుల పంటలను కాపాడే బాధ్యతప్రభుత్వానిదని హామీ ఇచ్చారు. రైతులు కాలువల ద్వారా వచ్చే నీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతుల పంటలను కాపాడేందుకు ఆన్, ఆఫ్ పద్దతిలో 10రోజుల పాటు నీటిని విడుదల చేసి మరో పది రోజులు నీటి విడుదల ఆపనున్నట్లు తెలిపారు. ఈ విదంగా పంటలకు సాగు నీరు అందిస్తామని ఇందుకు రైతులు సహకరించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో నీటి పారుదల శాఖ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వేలేరు గ్రామంలో తొలి ఇందిరమ్మ ఇల్లు బిల్లు మంజూరు

**హర్షం వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు ఇట్టబోయిన పద్మ,సంపత్**



**వేలేరు జూలై 23 నమస్తే హైదరాబాద్** వేలేరు గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలలో మొదటి విడత బేస్మెంట్ వరకు నిర్మాణం చేసుకున్న లబ్ధిదారుల ఖాతాలో డబ్బులు జమ అయ్యాయి ప్రతీ సోమవారం లబ్ధిదారులకు ఇండ్ల బిల్లులు చెల్లిస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం మాట నిలబెట్టుకుందని లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ అధికారులు కానీ నాయకులు కానీ ఒక్క రూపాయి కూడా లంచం తీసుకోకుండా మా ఖాతాల్లో నగదు జమ చేశారు అంటూ హర్షం వ్యక్తం చేస్తున్నారు అదేవిధంగా ఇందిరమ్మ ఇళ్లు కెటాయించిన మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , %మీూా% కడియం శ్రీహరి కాంగ్రెస్ పార్టీ నాయకులు సద్దాం హుస్సేన్ లబ్దిదారులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు త్వరలోనే వేలేరు గ్రామానికి 2వ విడుతలో అదనంగా మరో 30 ఇండ్లు మంజూరు చేస్తామని కడియం శ్రీహరి హామీ ఇచ్చారు

# ఆంగ్ల మాధ్యమ పుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేసిన నీలారపు వెంకన్న





**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్)** దేవరుప్పుల మండలంలోని సింగరాజుపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల లో 55మంది విద్యార్థులకు దేవరుప్పుల గ్రామానికి చెందిన నీలారాపు వెంకన్న ఆంగ్ల మధ్య మ పుస్తకాలను చేతుల మీదుగా బుధవారం విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ, విద్యార్థిని విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదువుకున్నట్లయితే భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలోని, హెచ్ఎం అంబటి అంజయ్య, టీచర్లు మాధవి, చైతన్య, సునీత, శ్రావణి, తదితరులు, పాల్గొన్నారు.

## గత సంవత్సర కాలంగా రాష్ట్ర వ్యాప్తంగా దొంగతనాలకు పాల్పడుతున్న నలుగురు అంతర్ జిల్లా దొంగలను ముఠా ను అరెస్టు చేసిన నల్లగొండ జిల్లా పోలీస్-

## జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్




**నమస్తే హైదరాబాద్ :** వీరి వద్ద నుండి 25 లక్షల విలువ గల (20) తులాల బంగారు ఆభరణాలు, 1 కేజీ 800 గ్రాముల వెండి ఆభరణాలు మరియు ఒక వెండి చెంబు, పల్లెము మొత్తం 2.5 కేజీలు ఒక మోటార్ సైకిల్, రెండు లాప్ టాప్ లు, మౌస్, స్పీకర్, నేరస్తుల యొక్క నాలుగు సెల్ ఫోన్లు గత సంవత్సర కాలం నుండి తెలంగాణ రాష్ట్రం లోని రాచకొండ, వరంగల్, సైబరాబాద్ కమీషనరేట్ పరిదిలలో మరియు నల్లగొండ, మహబూబ్ నగర్ జిల్లాల్లో రాత్రి పూట తాళము వేసి వున్న ఇండ్లనే టార్గెట్ గా చేసుకుని దొంగతనాలకు పాల్పడుతున్న (04) గురు సభ్యులు గల అంతర్ జిల్లా దొంగల ముఠాను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ ఆదేశాల మేరకు నల్గొండ- డి.ఎస్.పి .శివరాం రెడ్డి పర్యవేక్షణ లో నల్గొండ- టు టౌన్ సర్కిల్ సీఐ .రాఘవ రావు ఆధ్వర్యం లో నల్గొండ- టు టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్సై .సైదులు మరియు వారి సిబ్బంధి చాకచక్యంతో వ్యవహరించి నేరస్తులను పట్టుబడి చేసి వారి వద్ధ నుండి విలువైన బంగారు ఆభరణాలు మరియు వెండి నగలు మరియు మోటార్ సైకిళ్ళు, లాప్ టాప్ లు, సెల్ ఫోన్ స్వాధీనము చేసుకొననైనధి. ఇట్టి కేసును నల్గొండ డి.ఎస్.పి శివరాం రెడ్డి పర్యవేక్షణలో, నల్గొండ- టు టౌన్ సర్కిల్ సీఐ రాఘవ రావు ఆద్వర్యంలో , పట్టిబడి చేసిన నల్గొండ- టు టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్సై సైదులు ని, నల్లగొండ రూరల్ ఎస్సై సైదా బాబు ని మరియు హెడ్ కానిస్టేబుల్ పాయిలి రాజు , కానిస్టేబుల్ లు లావూరి బాలకోటి , శంకర్, జానకిరామ్ యం.ఏ ఫరూక్ లను జిల్లా యస్పీ గారు అబినంధించి రివార్డ్ లు అందజేయడం జరిగింది .

## శ్రీ వెంకటేశ్వర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఒప్పిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొక్కల పంపిణీ కార్యక్రమం

**నమస్తే హైదరాబాద్ :** స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా శ్రీ వెంకటేశ్వర చారిటబుల్ ట్రస్ట్ ఒప్పిచర్ల వారి ఆధ్వర్యంలో బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఒప్పిచర్ల లో మొక్కల పంపిణీ కార్యక్రమం జరిగింది అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు విలియం శౌరి బాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కారంపూడి మండల విద్యాశాఖ అధికారి ఎంఈఓ2 రవి కుమార్ మరియు ఒప్పిచర్ల గ్రామ టీడీపీ నాయకులు కొండపల్లి అప్పారావు, పావులూరి కోటేశ్వరరావు, శ్రీ వెంకటేశ్వర చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థపకులు ఒప్పిచర్ల హనుమంతురావు మాస్టర్ పాల్గొని చారిటి తరుపున పాఠశాలలో ఉన్న మూడు వందల మంది విద్యార్థిలకి ఒక్కొక్క మొక్కను పంచి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విలియం శౌరి బాబు ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.





## ఆమ్లెట్ మాడిందని భార్యతో గొడవపడ్డ భర్త.. ఆ తర్వాత జరిగిందిదే..

విజయనగరం జిల్లా రామభద్రపురం మండలం మిర్తివలసలో విషాదం చోటుచేసుకుంది. సాలూరు పట్టణానికి చెందిన పాలవలస శేఖర్ అనే యువకుడు భార్యతో జరిగిన చిన్నపాటి గొడవకు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన స్థానికంగా కలకలం రేపింది. శేఖర్ కు నాలుగేళ్ల క్రితం ఆదిలక్ష్మితో అనే యువతితో వివాహమైంది. ఈ దంపతులకు ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. శేఖర్ జీవనోపాధిగా వెదురు బుట్టలు, కంచాలు తయారు చేసి విక్రయిస్తూ కుటుంబాన్ని పోషిస్తుంటాడు. ఈ క్రమంలో రెండు రోజుల క్రితం ఆదివారం సాయంత్రం వ్యాపారం ముగించుకొని ఇంటికి వచ్చిన శేఖర్ భోజనం పెట్టమని భార్య ఆదిలక్ష్మిని అడిగాడు. దీంతో ఆదిలక్ష్మి భోజనంతోపాటు ఆమ్లెట్ వేసి ఇచ్చింది. అయితే ఆ ఆమ్లెట్ కొంచెం మాడిపోవడంతో శేఖర్ ఆగ్రహానికి లోనై భార్యతో వాగ్వాదానికి దిగాడు. ఇద్దరూ గొడవపడ్డారు.ఈ గొడవతో ఆదిలక్ష్మి అలిగి తన తల్లి ఇంటికి వెళ్లిపోయింది. భార్య తనను వదిలి వెళ్లిన విషయాన్ని తట్టుకోలేకపోయిన తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు శేఖర్. అలిగి వెళ్ళిన ఆదిలక్ష్మి సోమవారం తిరిగి వస్తుందని భావించాడు. అయినా రాకపోవడంతో మంగళవారం మధ్యాహ్నం సమయంలో సాలూరు నుండి రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న మిర్తివలస గ్రామానికి వెళ్లి అక్కడ పురుగుల మందు తాగి తన స్నేహితులకు ఫోన్ చేసి విషయాన్ని తెలియజేశాడు.వెంటనే స్పందించిన స్నేహితులు శేఖర్‌ను సాలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శేఖర్ మృతి చెందాడు. ఘటన పై సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. చిన్నపాటి ఆమ్లెట్ వివాదం కుటుంబాన్ని చిన్నాభిన్నం చేసిన ఘటన అందరినీ కలచివేస్తుంది.

# ఆర్యవైశ్య సంఘం నేత “తటవర్తి”

## సేవలు పలువురికి ఆదర్శప్రాయం! “డీఎస్పీ శ్రీధర్ .కావలి కంచర్ల












**నమస్తే హైదరాబాద్ :** ,పట్టణములో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు “తటవర్తి రమేష్” ఆధ్వర్యంలో డిఎస్పీ కార్యాలయంలో కానిస్టేబుళ్లులకు, హొంగార్డులకు, డిఎస్పీ శ్రీధర్ చేతుల మీదగా కాకి యూనిఫాంలు,కంటి అద్దాలు , టోపీలను బుధవారంపంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం ప్రజా సేవలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ సేవలు గుర్తించి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రమేష్ అద్దాలు ,టోపీలు ,యూనిఫామ్ లు అందించడం సంతోషంగా ఉందని,అలాగే వర్షాలు కు తడవకుండా రేయన్ కోట్లు అందజేయాలి అని కోరగా వెంటనే స్పందించి సుమారుగా 80 మంది పోలీస్ సోదరులకు రేయన్ కోట్లు అందజేస్తాను అని తటవర్తి రమేష్ హామీ ఇచ్చారు . డీఎస్పీ శ్రీధర్ వారికి పోలీస్ డిపార్ట్మెంట్ తరుపున ఆర్యవైశ్య సంఘానికి ధన్యవాదాలను తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో ఒకటో పట్టణ సీఐ ఫరూక్, రెండో పట్టణ సీఐ గిరిబాబు, పోలీస్ సిబ్బంది, ఆర్యవైశ్య సంఘం సభ్యులు, వాసవి సెవెన్ సభ్యులు, ది కిరాణ మర్చంట్ అసోసియేషన్ సభ్యులు, మిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ ను సందర్శించిన సిఐ రామకోటయ్య




**నమస్తే హైదరాబాద్ :** కొమరోలు పోలీస్ స్టేషన్ ను బుధవారం గిద్దలూరు రూరల్ సీఐ రామకోటయ్య ఆకాశమితంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి క్రైమ్ రిపోర్ట్ పై ఎస్ఐ నాగరాజును ఆరా తీశారు. రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు అరికట్టే అంశంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఎస్ఐకి సీఐ సూచించారు. అలానే పల్లెనిద్ర కార్యక్రమంలో భాగంగా ప్రజలకు సైబర్ నేరలపై ముఖ్యంగా అవగాహన కల్పించాలని తెలిపారు. తర్వాత పోలీసు సిబ్బందితో మాట్లాడారు...

# పెండింగ్ లో ఉన్న ఈ చలానాలు వెంటనే చెల్లించాలి:

### ఎస్ఐ నాగరాజు ఈ చలానలు తక్షణమే చెల్లించాలని



**నమస్తే హైదరాబాద్ :** .కొమరోలు ఎస్ఐ నాగరాజు బుధవారం వాహనదారులకు తెలిపారు. గతంలో కానీ ప్రస్తుతం కానీ నిబంధనలు పాటించకుండా ద్విచక్ర వాహనాలు నడిపి జరిమానా విధించినవారు తక్షణమే మీ ఈచలానాలను చెల్లించాలని అన్నారు. ఈ చలానాలు చెల్లించకుండా నిర్లక్ష్యం వహించే వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని వాహనదారులను హెచ్చరించారు. నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడపాలని నాగరాజు సూచించారు....

# మోడిఫైడ్ సైలెన్సర్లు కలిగిన రెండు బైక్ లకు చెక్ పెట్టిన ఎస్ఐ



**నమస్తే హైదరాబాద్ :** రాచర్ల గ్రామంలో మోడిఫైడ్ సైలెన్సర్ కలిగిన ద్విచక్ర వాహనాలు గ్రామంలో తిరుగుతూ సౌండ్ పొల్యూషన్ చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తూన్న నేపద్యంలో ద్విచక్ర వాహనాలను అదుపులోకి తీసుకొని సీజ్ చేసిన ఎస్సై.. ఎవరైనా మోడిఫైడ్ సైలెన్సర్లతో తిరుగుతూ విపరీతమైన శబ్దాలు చేసి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే సహించేది లేదని అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రాచర్ల ఎస్సై పి.కోటేశ్వరరావు ద్విచక్రవాహనదారులను హెచ్చరించారు.ప్రజలు ఏమైనా సమస్యలు ఉంటే తనని నేరుగా సంప్రదించ వచ్చని ప్రజలకు సూచించారు..

# మాదకద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన కల్పించిన సర్కిల్ ఇన్స్పెక్టర్.....









**నమస్తే హైదరాబాద్ :** పొదిలి విశ్వనాథపురం లోని ఆల్ఫా స్కూల్లో విద్యార్థులు ఉ పాధ్యాయుల మధ్య మాదకద్రవ్యాల పై ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసిన ఆల్ఫా స్కూల్ యాజమాన్యం....

విద్యార్థులు మాదక ద్రవ్యాల విషయంలో దూరం పాటించాలని లేకపోతే జీవితాలు నాశనమైతాయని విద్యార్థులను ఉద్దేశించి తెలిపిన సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు...

విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి రావాలని అన్ని రంగాలలో రాణించాలని విద్యార్థులకు తెలిపిన ఎస్ఐ వివేమన

ఈ సందర్భంగా ఈ అవగాహన కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లును శాలువాతో సన్మానించిన ఆల్ఫా స్కూల్ యాజమాన్యం....

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సై వి వేమన మరియు పోలీస్ సిబ్బంది

# చిరుధాన్యాలే శ్రేష్టం మన చద్దన్నం -మళ్లీ పాత తరం వైపు మొగ్గు చూపడం




**నమస్తే హైదరాబాద్ :** చరిత్ర పునరావృతం అవుతుందని అనే చందంగా ప్రస్తుత జీవనశైలి వ్యాధులను తట్టుకునేందుకు మళ్లీ పాత తరం వైపు మొగ్గు చూపడం పరిష్కారమని చిరుధాన్యాల శ్రేష్టమని నిపుణులు చెబుతున్నారు. చిరుధాన్యాలు ఒకప్పటి నిరుపేదల ఆకలి తీర్చేది. ఆధునిక రోజులలో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని స్పృహ అందరికీ అవగాహన వచ్చింది మన నల్గొండలో నోరూరిస్తున్న మన చద్దన్నం జీరో ఆయిల్ మరియు మసాల పాత తరం వంటకాలను అందుబాటులోకి తెచ్చినందుకు స్థానికుల హర్షం నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాల ప్రాంగణం వద్ద ఏర్పాటుచేసిన మన చద్దన్నం నిర్వాహకులు కే వై గిరి కస్టమర్లకు నాలుగు రకాల చద్ది అన్నాన్ని అందుబాటులోకి ఉంచారు రాగి చద్దన్నం, జొన్న చద్దన్నం, సజ్జ చద్దన్నం, కొర్ర చద్దన్నం, మరియు అరికలు, సామలు మొదలగు లభించును అని తెలిపారు వీటిని 10 గంటలు నానబెట్టి మట్టి పాత్రలో గోరువెచ్చని పాలు వేసి తోడుగా పెరుగును జత చేస్తారు గిన్నెల పై మూత పెట్టి రాత్రంతా అలాగే ఉంచి ఉదయాన్నే కస్టమర్లకు అందుబాటులో తీసుకొస్తామని తెలిపారు ఈ విధంగా చేసిన చద్దన్నము ఉపయోగకరమైన బ్యాక్టీరియా లు మన శరీరానికి అవసర పడతాయని తక్షణ శక్తిని కాకుండా మధుమేహం రక్తపోటు, నయం చేయడానికి ఈ సద్దన్నము ఎంతో ఉపయోగపడుతుందని ఈ తయారీ విధానంలో ఎలాంటి నూనె పదార్థాలు ఇతరత మసాలాలు వాడడం జరగదు అందుకు గుండెకు ఎంతో మేలు చేస్తాయని ఈ యొక్క చద్దన్నం తిన్న వారికి రక్తపోటు మధుమేహం క్రమేపి తగ్గుతుందని ఇలాంటి ఆర్గానిక్ ఫుడ్ తీసుకోవటం వలన వందేళ్ల ఆరోగ్యం మరియు వృద్ధాప్యం దరి చేరవు అలాగే అధిక పోషకాలు షుగర్ రాదు, కొలెస్ట్రాల్ ఉ ండదు బరువు పెరగడం ఉండదు అని చిరుధాన్యాలతో సద్దన్నం తినటం మేలు అని తెలిపారు



బిజెపి అనకాపల్లి జిల్లా కార్యవర్గ సభ్యులుగా కోసూరు శ్రీనివాసరావు గారికి జిల్లా కార్యదర్శిగా దాడిశెట్టి ఈశ్వరరావు గారికి శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ ఇరువురు కూడా నక్కపల్లి మండలం లో మీరు చేసిన కృషి ఫలితంగా జిల్లా స్థాయిలోకి పదవులు అధిరోహించిన మీకు శుభాకాంక్షలు అదేవిధంగా ఇంకా ఉన్నత స్థాయిలోకి వెళ్లి బిజెపిని బలోపేతం చేస్తారని కోరుకుంటూనమ్

## కోనూరు గ్రామంలో సుపరిపాలన కార్యక్రమం



**నమస్తే హైదరాబాద్ :** పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ పిలుపుమేరకు అచ్చంపేట మండలం కోనూరు గ్రామంలో సూపరి పాలన తొలి అడుగు కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి కుటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమం గురించి వివరిస్తూ న్న అచ్చంపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నందిగం ఆశీర్వాదం యూనిట్ ఇన్చార్జి వాసిరెడ్డి రవిచంద్ బూత్ కన్వీనర్ నాగరాజు పలకలూరి బొల్లయ్య కే ఎస్ ఎస్ లు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నేబోయినపల్లి గ్రామ దేవత ఉత్సవంలో ఇరువార్గాల మధ్య వివాదం

### గ్రామానికి చేరుకున్న పోలీసులు ఇరు వర్గాలతో చర్చలు



**నమస్తే హైదరాబాద్ :** మండలంలోని అన్ని పోయిన పల్లి గ్రామంలో గడిచిన మూడు రోజులుగా గ్రామ దేవతకు ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. గ్రామోత్సవం జరిపే సమయంలో ఆచారం జరపాలని ఓవర్గం, జరపకూడదని మాకు మంచిది కాదని మరో వర్గం వాదవాదలు బుధవారం జరిగాయి. సమాచారం తెలుసుకున్న లింగసముద్రం ఎస్సై నారాయణ తన సిబ్బందితో గ్రామానికి వెళ్లి వర్గాలతో చర్చలను జరిపి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నారు.

## మర్యాదపూర్వకంగా కలిసిన కోదాడ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావెళ్ళ కృష్ణారావు



**నమస్తే హైదరాబాద్ :** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావెళ్ళ కృష్ణారావు బుధవారం హైదరాబాదులో రాష్ట్ర ట్రాఫిక్ డిసిపి తేజావత్ రామదాసును మర్యాదపూర్వకంగా కలిసి శాలువా బహుకరించి బొకే అందజేశారు. ఈ సందర్భంగా రావెళ్ళ కృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్రంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు మెరుగైన చర్యలు తీసుకోవాలని డిసిపి ని కోరారు. డీసీపీని కలవడం ఎంతో ఆనందంగా ఉందని వారు పేర్కొన్నారు.

## ఆ స్కూల్లో రోజూ దొంగతనానికి వస్తోన్న దొంగ.. ఏం చోరీ చేస్తున్నాడో తెలిస్తే షాకే



దొంగలు ఏం చేస్తారు? విలువైన వస్తువులను ఎత్తుకెళ్తారు. అయితే జగిత్యాలలో ఓ దొంగ మాత్రం ఊహించని విధంగా పాఠ్య పుస్తకాలనే దొంగిలిస్తున్నాడు. ఈ ఘటన జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో వెలుగుచూసింది. కొద్దిరోజులుగా ఈ కళాశాల నుంచి విద్యార్థినుల పాఠ్యపుస్తకాలు గోధుమలు మాయం అవుతుండడంతో అధ్యాపకులకు అనుమానం వచ్చింది. దీంతో వారు కళాశాలలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలించగా.. గుర్తుతెలియని వ్యక్తి తరగతుల గదుల్లోకి ప్రవేశించి పుస్తకాలు తీసుకెళ్తున్న దృశ్యాలు రికార్డయ్యాయి.బోనాల పండుగ సందర్భంగా సెలవుల నేపథ్యంలో విద్యార్థినులు తరగతుల గదుల్లో పుస్తకాలను ఉంచి ఇళ్లకు వెళ్లారు. సెలవు ముగిశాక కళాశాలకు వచ్చిన విద్యార్థినులు తాళం పగులగొట్టిన స్థితిలో తరగతి గదిని గుర్తించి.. లోపల పుస్తకాలు మాయం అయినట్లు గమనించారు. వెంటనే అధ్యాపకులకు సమాచారం ఇవ్వగా, వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు.కళాశాలలో సుమారు 700 మంది విద్యార్థినులు చదువుకుంటున్నారని.. ప్రహరీ లేకపోవడం వల్లే దొంగతనం జరుగుతోందని విద్యార్థినులు ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి, సీసీ పుటేజీ ఆధారంగా నిందితుడి కోసం గాలింపు చేపట్టారు.

# కేంద్రీయ విద్యాలయాలను పీఎం పోషన్ పథకం కిందకు చేర్చండి!- కేంద్రమంత్రికి విజ్ఞప్తి చేసిన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి

**- కొత్తూరు వద్ద ఉన్న కేంద్రీయ విద్యాలయానికి ఎన్ సి సి మంజూరు చేయండి**

**- ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయండి**



**నమస్తే హైదరాబాద్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో పాటు దేశవ్యాప్తంగా ఉన్న కేంద్రీయ విద్యాలయాలను పీఎం పోషన్ పథకం కిందకు తీసుకురావాలని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. నెల్లూరు జిల్లా రూరల్ నియోజకవర్గం కొత్తూరు సమీపంలో ఉన్న కేంద్రీయ విద్యాలయానికి ఎన్ సి సి యూనిట్ మంజూరు చేయాలని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఢిల్లీలోని కేంద్ర మంత్రి కార్యాలయంలో కేంద్ర మంత్రిని కలిసిన ఎంపీ వేమిరెడ్డి ఇందుకు సంబంధించి వినతి పత్రాలను బుధవారంఅందజేశారు. ఆంధ్రప్రదేశ్‌తో సహా దేశవ్యాప్తంగా స్థాపించబడిన ప్రధానమంత్రి కేంద్రీయ విద్యాలయాలు నాణ్యమైన విద్యను అందించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నాయన్నారు. అయితే, ఈ సంస్థలు ప్రస్తుతం ప్రధానమంత్రి పోషన్ శక్తి నిర్మాణ్ (పిఎం పోషన్) మధ్యాహ్న భోజన పథకం యొక్క ప్రయోజనాలను పొందడం లేదని తెలిపారు. పాఠశాలకు వెళ్లే పిల్లల పోషకాహార అవసరాలు, ఆరోగ్యం, విద్యకు సమాన ప్రాప్యత కోసం ప్రభుత్వ నిబద్ధతను దృష్టిలో ఉంచుకుని, ఆంధ్రప్రదేశ్‌లోని పీఎం షరి కేంద్రీయ విద్యాలయాలను వీలైనంత త్వరగా పి ఎం పోషన్ పథకం పరిధిలోకి తీసుకురావాలని కోరారు.నెల్లూరు జిల్లా కొత్తూరులో ఉన్న కేంద్రీయ విద్యాలయంలో నేషనల్ క్యాడెట్ కార్ప్స్ యూనిట్ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సంస్థలో 710 మంది విద్యార్థులు చదువుతున్నారని, యువతలో క్రమశిక్షణ, నాయకత్వం దేశభక్తిని పెంపొందించడంలో ఎన్ సి సి కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ఎన్ సి సి వల్ల విద్యార్థులకు అవసరమైన సైనిక శిక్షణ అందించడం, వారిని సాయుధ దళాలలో చేరడానికి ఉపకరిస్తుందని తెలిపారు. ఈ పాఠశాలలో ఎన్ సి సి యూనిట్‌ను అందించాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసి విద్యా ప్రమాణాలు మెరుగు పరచాలని కోరారు. కావున వీలైనంత త్వరగా ఎన్ సి సి యూనిట్ ఏర్పాటు చేయాలన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు తోలిసి శంకుస్థాపన చేసిన మంత్రి కొండా సురేఖ



**వరంగల్: జులై 23 (నమస్తే హైదరాబాద్):**బుధవారం వరంగల్ తూర్పు నియోజకవర్గం జిడబ్ల్యుఎంసి పరిధిలోని 12వ డివిజన్ దేశాయిపేట ఎస్సీ కాలనీ ప్రాంతంలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు,జిడబ్ల్యుఎంసి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి స్థానిక కార్పొరేటర్ కావేటి కవితతో కలిసి ఇళ్ల నిర్మాణ పనులను మంత్రి కొండా సురేఖ ప్రారంభించారు.

లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ ప్రతులను మంత్రి అందజేశారు.

ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ అధికారులతో కలిసి దేశాయిపేట ఎస్సీ కాలనీలో కలియ తిరుగుతూ అర్హులైన లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతులను పరిశీలించారు.

ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులు త్వరగా ఇల్లు నిర్మించుకోవాలని, నియోజకవర్గానికి 3500 ఇల్లు మొదటి విడతలో మంజూరయ్యాయని, రెండో విడతలో అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి నిధులను ఏమాత్రం ఆలస్యం చేయడం లేదని మంత్రి తెలిపారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నిజమైన అర్హులకు అందేలా అధికారులు నిబద్ధతతో పనిచేయాలని అన్నారు. మధ్య దళారుల ప్రమేయం ఉంటే చర్యలు తప్పవని మంత్రి హెచ్చరించారు.ఇందిరమ్మ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమాన్ని సమాంతరంగా కొనసాగిస్తున్నదని, పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఉగాది నుండి రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా, ఆరోగ్యశ్రీ పరిస్థితిని 10 లక్షల రూపాయలకు పెంపు,కొత్త రేషన్ కార్డుల జారీ, మహిళలకు ఆర్టీసీ బస్సులు ఉచిత ప్రయాణం వంటి పథకాలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి పేదవాడి కల ఇందిరమ్మ ఇల్లు సొంతమయ్యేలా నిర్మిస్తున్నామన్నారు. మొదటి విడుదల రాష్ట్రవ్యాప్తంగా 22 వేల 500 కోట్ల రూపాయలతో నాలుగు లక్షల 50 వేల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని, ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, అర్హులు అధైర్య పడాల్సిన అవసరం లేదని మంత్రి హామీ ఇచ్చారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం వల్ల దేవదాయ శాఖకు 176 కోట్ల రూపాయలు ఆదాయం లభించిందని మంత్రి తెలిపారు.

గతంలో చేసిన అభివృద్ధి తప్ప గత 10 పది ఏళ్లలో అభివృద్ధి జరగలేదన్నారు. కొండ దంపతులు వరంగల్ తూర్పు నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి పనుల వల్లే ప్రజలు ఆశీర్వదించడం వల్ల ఎమ్మెల్యే, మంత్రి అయ్యానని, తూర్పు నియోజకవర్గం అభివృద్ధి ధ్యేయంగా అహర్నిశలు కృషి చేస్తూ అన్ని డివిజన్లను పూర్తిస్థాయిలో పూర్తి చేస్తామన్నారు. అసంపూర్తిగా ఉన్న షాదిఖానను త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు.

మహిళలు తలచితే ఏదైనా సాధిస్తారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో 6 గ్యారంటీలు మహిళల పేరు మీదే నామకరణం చేయడం జరిగిందన్నారు. వసతి గృహాల్లో విద్యార్థుల మెస్ ఛార్జీలు పెంచడంతోపాటు 200% కాస్మెటిక్ చార్జీలను పెంచడం, పాఠశాలల ప్రారంభం రోజునే విద్యార్థులకు మెప్మా ద్వారా కుట్టించిన యూనిఫామ్ లు పాఠ్యపుస్తకాలు అందించి ఆదర్శ పాఠశాలల కమిటీలను ఏర్పాటు చేసి పాఠశాలలను బలోపేతం చేయడం జరిగిందని మంత్రి తెలిపారు.

వెనుకబడిన తరగతుల వారికి కమ్యూనిటీ హాల్ లకు బదులు మ్యారేజ్ హాల్ లను నిర్మించుటకు చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి సూచించారు.

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేసుకోవాలని, పురోగతిని బట్టి లబ్ధిదారులకు ప్రతి సోమవారం జిల్లా ఇంచార్జి మంత్రి చెల్లింపులు జరుపుతున్నామన్నారు. మధ్యవర్తుల ప్రమేయానికి ఆస్కారం లేకుండా నాలుగు విడతల్లో ఇందిరమ్మ లబ్ధిదారులకు నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నామని వివరించారు. బేస్మెంట్ పూర్తి అయిన తర్వాత లక్ష రూపాయలు గోడల నిర్మాణం పూర్తయిన తర్వాత 1.25 లక్షలు, స్లాబ్ పూర్తయిన తర్వాత 1.75 లక్షలు, మిగిలిన పనులు పూర్తయిన తర్వాత లక్ష రూపాయలు విడుదల చేస్తున్నామన్నారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఇసుక ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు.

ప్రభుత్వం నిర్దేశించిన ధరలను మాత్రమే మేస్త్రీలకు ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉంటే మహిళ సంఘాల ద్వారా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి రుణం ఇప్పించడం జరుగుతుందన్నారు. 500 ఎస్ ఎఫ్ టి వరకే నిర్మించుకునేలా సంబంధిత అసిస్టెంట్ ఇంజనీర్లు పర్యవేక్షిస్తూ లబ్ధిదారులకు సహకరించాలని కలెక్టర్ కోరారు.

మాజీ ఎమ్మెల్సీ కొండ మురళీధర్ రావు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఇందిరమ్మ ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని ఆన్నారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరిలో మధ్య దళారుల సమయం లేకుండా చూడాలని, అలాంటి దృష్టికి వస్తే కఠిన చర్యలు తప్పవని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఏసిపి శుభం, కార్పొరేటర్ బసవరాజు కుమార్ బల్దియా ఉప కమిషనర్ ప్రసన్న రాణి, సీఎం హెచ్ ఓ డాక్టర్ రాజారెడ్డి, ఎం హెచ్ ఓ డాక్టర్ రాజేష్, తాసిల్దార్ ఇక్బాల్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గుడ్ టచ్,బ్యాడ్ టచ్" పై అవగాహన కార్యక్రమం

**నమస్తే హైదరాబాద్ :** పట్టణంలోని స్థానిక పామూరు రోడ్డు లో ఉన్న బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ ఒలంపియాడ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో బుధవారం బాలికలకు అవగాహన కల్పించుటకు "గుడ్ టచ్,బ్యాడ్ టచ్" మధ్య తారతమ్యములను తెలియజేసే కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన టౌన్ ఎస్.ఐ శివ నాగరాజు మాట్లాడుతూ నైతిక విలువలు దిగజారిన ప్రస్తుత రోజుల్లో మైనర్ బాలికలు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ ల మీద అవగాహన కలిగి ఉంటే వేదింపులకు గురికాకుండా జాగ్రత్త వహించవచ్చని బాలికలకుతెలియజేశారు.బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు మాట్లాడుతూబాలికలకు అసౌకర్యంగా ఏం జరిగినా వెంటనే తల్లిదండ్రులకు, మేనేజ్మెంట్ వారికి తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకటేశ్వర్లు ఉమెన్ హెడ్ కానిస్టేబుల్ డి.శశికళ జ్యోతి,బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు, కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి. బాల భాస్కరరావు, బి. నరేంద్రబాబు, పాఠశాల డీన్, ప్రిన్సిపాల్స్, తదితర ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## మానవతా స్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయం



**నమస్తే హైదరాబాద్**మంచి ఆశయంతో ఏర్పడిన మానవతా స్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయమని పామూరు పట్టణ ప్రజలు కొనియాడారు. సంస్థ ఏర్పడిన కానించి ఎంతోమందికి సహాయం చేశారు. అందులో భాగంగా బుధవారం అత్యవసరము గా ఆర్థిక ఇబ్బందులు పడుతున్న పత్తి అంకయ్య క్యాన్సర్ పేషెంట్ కు 5000/-,ఆక్సిడెంట్ కారణం గా హైదరాబాదు లో చికిత్స పొందుతు న్న దారా దినేష్ కు 5000/-
అనారోగ్యంతో బాధపడుతున్న టి మాలకొండయ్య గారికి5000/-,పక్ష వాతం నకు గురై ఇబ్బంది పడుతున్నా టి హనుమంతరావు కు5000/-
నీరుకట్టు మహేంద్ర డయాలసిస్ పేషెంట్ కు5000/-
కె.అదిలక్ష్మమ్మ డయాలసిస్ పేషెంట్ కు 5000/-
మొత్తం గా సంస్థ తరపున 30000/- ఆర్థిక సాయం అందించటం జరిగింది. ఈ కార్యక్రమంలో మానవతా చైర్మన్ కె రామిరెడ్డి ,మానవతా అధ్యక్షులు వి వెంకటేశ్వర రెడ్డి,మానవతా ప్రధాన కార్యదర్శి టి వెంకటేశ్వరరావు ,మానవతా కన్వీనర్ తోట రమేష్, ఎం.ముసలయ్య , పి తిరుపతి రెడ్డి, బి ఎస్ రంగారెడ్డి, పి.మాల్యాద్రి, ఎ.మాల్యాద్రి , ఎం తిరుపతి రెడ్డి, ఆర్. నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సినిమా



## మీ మీద గౌరవం పెరిగింది మేడమ్.

కలెక్షన్ కింగ్ మోహన్ బాబు నట వారసురాలిగా ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది మంచు లక్ష్మి. నటిగా, నిర్మాతగా, హోస్ట్ గా, సింగర్ గా ఇలా ఎన్నో రంగాల్లో తన ప్రతిభను చాటుకుంది. అయితే గత కొన్నేళ్లుగా సినిమాలకు దూరంగా ఉంటోంది మంచు లక్ష్మి. తన నివాసాన్ని ముంబైకు మార్చుకుంది. అయితే ఈ మంచు వారమ్మాయి ఓ మంచి పనికి శ్రీకారం చుట్టింది. టీచ్ ఫర్ ఛేంజ్ అనే స్వచ్ఛంద సంస్థను స్థాపించి పలు ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకుంటోంది. ఈ స్కూళ్లలోని క్లాసులను డిజిటల్ క్లాస్ రూమ్స్ గా తీర్చిదిద్దుతోంది. తన సొంత డబ్బులతో టీవీ తదితర సౌకర్యాలు ఏర్పాటు చేస్తోంది. ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లోని వందలాది ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకున్న ఆమె వేలాది మంది విద్యార్థులకు స్మార్ట్ క్లాస్ ఎడ్యుకేషన్ ను అందిస్తోంది.

తాజాగా నెల్లూరు జిల్లాలో పర్యటించింది మంచు లక్ష్మి. ఈ జిల్లాలోని ఏకంగా 12 గవర్నమెంట్ స్కూళ్లలో డిజిటల్ క్లాస్ రూమ్ ల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. ఈ సందర్భంగా కోటమిట్ట కృష్ణ మందిరం వీధిలోని మున్సిపల్ కార్పొరేషన్ ప్రైమరీ స్కూల్ కి వెళ్ళిన మంచు లక్ష్మికి అక్కడి విద్యార్థులు పూలు చల్లి స్వాగతం పలికారు. అనంతరం సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కుమారుడు సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, కోడలు శృతి రెడ్డిలతో కలిసి డిజిటల్ క్లాస్ రూమ్లను ప్రారంభించింది. అనంతరం అక్కడి విద్యార్థులతో సరదాగా ముచ్చటించింది. డిజిటల్ ఎడ్యుకేషన్ ప్రాముఖ్యతను స్టూడెంట్స్ కు వివరించింది.ఇక సినిమాల విషయానికి వస్తే.. ప్రస్తుతం హిందీలో 'ద ట్రైటర్స్' అనే షోలో పాల్గొంది మంచు లక్ష్మి. ఇది అమెజాన్ ప్రైమ్ ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతోంది. ఆమె నటించిన దక్ష.. ద డెడ్లీ కాన్స్పిరసి అనే సినిమా రిలీజ్ కావాల్సి ఉంది. ఇందులో పోలీస్ పాత్రలో కనిపించనుంది మంచు వారమ్మాయి. త్వరలోనే ఈ సినిమా థియేటర్లలో విడుదల కానుంది.





## రోజుకొక్క ఖర్జూరం తింటే.. జన్మలో క్యాన్సర్ రాదట! మీరు తింటున్నారా..

ఖర్జూరాలు రుచికరంగా ఉండటమే కాకుండా ఆరోగ్యానికి కూడా చాలా మంచివి. ప్రతిరోజూ ఖర్జూరాలు తినడం వల్ల అనేక ఆరోగ్య సమస్యల నుంచి బయటపడవచ్చు. ఖర్జూరాలలో మన శరీరానికి అవసరమైన అనేక పోషకాలు, విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. ప్రతిరోజూ ఒక ఖర్జూరం తినడం వల్ల శరీరం ఆరోగ్యంగా ఉండటమే కాకుండా, క్యాన్సర్ వంటి వ్యాధుల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుందని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. కాబట్టి ప్రతిరోజూ ఖర్జూరం తినడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటో? ఈ అలవాటు ఎవరికి మంచిదో ఇక్కడ తెలుసుకుందాం..

ఖర్జూరాలు తినడం వల్ల కలిగే ప్రయోజనాలు ఇవే..

ఖర్జూరంలో లభించే పోషకాలు రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి. అందువల్ల అధిక రక్తపోటు ఉన్నవారు వీటిని తినడం చాలా మంచిది.

రక్తహీనత ఉన్నవారు కూడా ఖర్జూరాన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ప్రయోజనం పొందవచ్చు. ఎందుకంటే ఇది శరీరంలో రక్త ప్రసరణను మెరుగుపరచడంలో సహాయపడుతుంది.

ఖర్జూరంలో లభించే విటమిన్లు ఎముకలను బలపరుస్తాయి. అంతే కాదు ఖర్జూరాన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఎముకల సంబంధిత వ్యాధులను కూడా నివారించవచ్చు.

ఖర్జూరంలో ఉండే అధిక ఫైబర్ కంటెంట్ మలబద్ధకాన్ని పూర్తిగా తగ్గించడంలో సహాయపడటమే కాకుండా జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.

ఖర్జూరంలో ఉండే యాంటీఆక్సిడెంట్లు గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సహాయపడతాయి కాబట్టి, క్రమం తప్పకుండా ఖర్జూరం తినేవారికి గుండె జబ్బులు వచ్చే అవకాశం తక్కువగా ఉంటుందని ఆరోగ్య నిపుణులు అంటున్నారు.

ఖర్జూరంలోని పొటాషియం, విటమిన్లతో పాటు, ఫైబర్ రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది.ఖర్జూరాలు రక్తంలో చక్కెర స్థాయిలను నిర్వహించడానికి సహాయపడతాయి. అంతేకాకుండా ఖర్జూరాలు తినడం బరువు నిర్వహణలో సహాయపడుతుంది.ఖర్జూరంలోని విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు మెదడు పనితీరును మెరుగుపరుస్తాయి. ప్రతిరోజూ ఖర్జూరం తినడం వల్ల క్యాన్సర్ వంటి వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించవచ్చు.మెంతినీరు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది. మధుమేహం లేదా ఇన్సులిన్ నిరోధకత కలిగిన వ్యక్తులకు ఇది ప్రయోజనకరంగా ఉంటుంది. శరీరంలో ఆర్మోన్ల సమతుల్యతకు మెంతి నీరు అద్భుతంగా పని చేస్తుంది. మెంతి నీరు దాని ఫైటోఈస్ట్రోజెన్ కంటెంట్‌కు ప్రసిద్ధి చెందింది. ఇది హార్మోన్ల అసమతుల్యతను నియంత్రించడంలో సహాయపడుతుంది. మెంతి నీళ్లలో యాంటీ ఇన్ఫ్లమేటరీ ఎఫెక్ట్స్ ఉండే కాంపౌండ్స్ ఉంటాయి, ఆర్థరైటిస్, ఆస్తమా వంటి ఇన్ఫ్లమేషన్-సంబంధిత సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. మెంతి నీరు అజీర్ణం, ఉబ్బరం, మలబద్ధకం వంటి జీర్ణ సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇందులో అధిక ఫైబర్ కంటెంట్ ఉంటుంది. దీని వల్ల ఆరోగ్యం మెరుగు పడేందుకు ఎంతగా ఉపయోగపడుతుంది. ఈ నీరు ఆకలిని అణచివేయడం, జీవక్రియ రేటును పెంచడం, కొవ్వు పేరుకుపోవడాన్ని తగ్గించడం ద్వారా బరువు తగ్గడంలో సహాయపడుతుంది.

## రిటైర్మెంట్ మ్యాచ్‌లోనూ ఆగని కేకేఆర్ తుఫాన్.. బౌలర్లకు బ్లడ్ బాత్.. ఎవరంటే?



వెస్టిండీస్ దిగ్గజ ఆల్ రౌండర్ ఆండ్రీ రస్సెల్ తన చివరి అంతర్జాతీయ మ్యాచ్‌లో కూడా బ్యాట్ విధ్వంసం సృష్టించింది. తన కెరీర్‌లో ఎన్నో తుఫాన్ ఇన్నింగ్స్‌లు ఆడిన రస్సెల్, ఆస్ట్రేలియాతో జరిగిన ఈ మ్యాచ్‌లో కంగారూ బౌలర్లను ఉతికారేశాడు. డేంజరస్ బ్యాటింగ్‌కు పేరుగాంచిన రస్సెల్.. తన పవర్ హిట్టింగ్‌ను మరోసారి ప్రదర్శించి సిక్సర్లు బాదేశాడు. అయితే, రస్సెల్ విజయంతో అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలకలేకపోయాడు. ఎందుకంటే ఆస్ట్రేలియా వెస్టిండీస్‌తో జరిగిన ఈ రెండవ టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌ను 8 వికెట్ల తేడాతో గెలుచుకుని సిరీస్‌లో 2-0 ఆధిక్యంలో ఉంది.

వీడ్కోలు మ్యాచ్‌లో గర్జించిన మాజీ కేకేఆర్ ప్లేయర్..

ఆస్ట్రేలియాతో జరుగుతున్న టీ20 సిరీస్‌లో రెండో మ్యాచ్ తన అంతర్జాతీయ కెరీర్‌లో చివరి మ్యాచ్ అని ఆండ్రీ రస్సెల్ ఇప్పటికే ప్రకటించాడు. ఈ మ్యాచ్‌లో, వెస్టిండీస్ జట్టులో సగం మంది 98 పరుగుల వద్ద పెవిలియన్‌కు తిరిగి వచ్చినప్పుడు రస్సెల్ క్రీజులోకి వచ్చాడు. రస్సెల్ వచ్చిన వెంటనే, అతను తన బలాన్ని ప్రదర్శించి ఫోర్లు, సిక్సర్లు కొట్టడం ప్రారంభించాడు. అయితే, సెంచరీ వైపు వేగంగా కదులుతున్న రస్సెల్ నాథన్ ఎల్లిస్ ఉచ్చులో చిక్కుకుని అవుట్ అయ్యాడు. రస్సెల్ 15 బంతుల్లో 36 పరుగులు చేశాడు. అతని ఇన్నింగ్స్‌లో నాలుగు సిక్సర్లు, రెండు ఫోర్లు ఉన్నాయి.

మ్యాచ్ గెలిచిన ఆస్ట్రేలియా..

వెస్టిండీస్ జమైకాలో జరిగిన ఈ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా 8 వికెట్ల తేడాతో గెలిచింది. టాస్ ఓడిన తర్వాత, ముందుగా బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ 8 వికెట్ల నష్టానికి 172 పరుగులు చేసింది. దీనికి ప్రతిస్పందనగా, ఆస్ట్రేలియా జట్టు దూకుడుగా బ్యాటింగ్ చేసి కేవలం 15.2 ఓవర్లలోనే విజయం సాధించింది. ఆ జట్టు గ్లెన్ మాక్స్‌వెల్ (12), కెప్టెన్ మిచెల్ మార్ష్ (21) వికెట్లను 42 పరుగులకే కోల్పోయింది. ఆ తర్వాత, జోష్ ఇంగ్లిస్ (33 బంతుల్లో 5 సిక్సర్లు, 7 ఫోర్లతో 78 పరుగులు), కామెరాన్ గ్రీన్ (32 బంతుల్లో 56 పరుగులు)తో కలిసి మూడో వికెట్‌కు 131 పరుగుల అజేయ భాగస్వామ్యాన్ని నెలకొల్పి ఆస్ట్రేలియాకు 28 బంతులు మిగిలి ఉండగానే విజయాన్ని అందించారు.






Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..